## నైరూప్య రూపకం

# చిత్రం

బి. విజయమోహన్

### మొదటి అంకం

[తెర తీస్తూనే రంగస్థలం చీకటిగా వుంటుంది (రాత్రి). వెలుగు నెమ్మదిగా ఆవరిస్తుంది (పగలు). వెనుకగా నీలితెర ఉన్న ఆ రంగస్థలం మధ్యన ఒక యువకుడు నిలుచుని ఉన్నాడు. అతడు తెల్లని ప్యాంటు, షర్టు వేసుకున్నాడు. అతని ముఖంలో ఆరాటన ఆవేదన స్పష్టంగా కని పిస్తుంటాయి. నెమ్మదిగా చీకటి ఆవరిస్తుంది (రాత్రి)].

యువకుడు : ఆగు-ఆగు (అని అతను అరుస్తూ ఉండగానే మళ్ళీ రంగ మంతా నెమ్మదిగా వెలుగు నిండింది(పగలు)).

యు : (ప్రశ్నిస్తున్నట్లుగా) ఈ రాత్రి పగళ్ళను నేను ఆవ లేనా ?

[మళ్ళీ రాత్రి-పగలు]

యు : నేను— ఎవరు నేను ? ఎక్కడున్నాను- నేను ఎవరిని.
ఈ నేలపై ఈ ఆకాశం క్రింద, ఈ చెట్టు ముందు, ఈ పుష్పించే చెట్టు ముందు, ఈ ఎండిపోయిన చెట్టు ముందు, ఈ రాత్రిలో, ఈ చంద్రుని వెన్నెలలో, ఈ పగలు, ఈ సూర్యుని క్రింద వేడిలో- ఎవరు నేను.
ఏదో తెలిసికోవాలను కునే నన్ను నేను భరింప లేకున్నాను.
ఏదో అనుకుంటాను.
నాకు కావాలి-నేను-నాకు కావలిసిందే- అంతా నాదే.
లేదు. నేను అంతా వదిలేస్తాను, నాకు ఏదీ వద్దు.
అన్నిటి కోసం, అందరి కోసం.
నేను తెలిసికోవాలి.
ఎంత ధైర్యంగా ఉంది. ఎంత నిరాశగా ఉంది.

[భయంతో] ఏదో నన్ను ఆవరిస్తుంది. కదలనివ్వడం లేదు.
ఏమిటది ? అయ్యో- నేనెందుకిలా. రాతిలా.

[రాత్రి-పగలు]

[దీనంగా] ఆగు- ఆగు. రాత్రి పగళ్ళను నేను ఆపలేను.
నేను తెలిసికోవాలి.
ఎంతో ఉల్లాసంగా ఉంది. గాలిలో ఎగిరిపోతున్నాను.

[నమ్మకంగా] ఎంత శక్తి నాలో- అంతా నేనే.
నాకు జాలిగా ఉంది. కోపంగా ఉంది.

[రాత్రి-పగలు. ఈసారి యువకుడు తలపైకెత్తి దీనంగా ప్రశ్నిస్తున్నట్లుగా మాత్రం చూస్తాడు]

నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు కావాలి. నేను ఎవరిని ప్రేమిస్తున్నాను ? ఎవరిపై జాలి ? ఎవరిపై కరుణ.
నిన్ను— అంటే ? అసలు, నేను- అంటే ?

[రాత్రి వస్తుంది. ఆ రాత్రిలో ఓ అందమైన రాగం విని పిస్తుంది. పగలు-]

ఎంత ఆనందం. ఎంత అందం. కానీ అదేమిటో మాట లతో చెప్పలేను.
ఇంతకూ నేను ఎవరు ? నేనా ?
ఈ ఆనందంలో- ఈ దుఃఖంలో, ఇక్కడ- ఎవరు ఆలో చించేది. నవ్వే; ఏడ్చేది.
నేనంటే



[ఒక్కసారిగా ఆవేశంతో]

అసలు నేను ఇలానే ఎందుకు చేయాలి? అలా ఎందుకు చేయకూడదు? అదే చేస్తాను—

కాదు యిదే చేస్తాను.

అసలెందుకు చేయాలి?

ఆ- తెలిసింది, తెలిసింది. శాంతి— శాంతి- శాంతి: కానీ నాకు తెలిసింది నిజం కాకపోతే. అయ్యో- యుద్ధం-యుద్ధం -నాలోని ఈ యుద్ధాన్ని నేను భరించలేను. నాకు సమాధానం కావాలి. [పెద్దగా అరుస్తున్న అతని కంఠం క్రమేణా క్షీణ స్వరంలోకి దిగుతుంది] నాకు సమాధానం కావాలి [అంటూ ఆ యువకుడు గా, దీనంగా రంగస్థలం కుడివైపు ఒక మూలనే ఒదిగి మోకాళ్ళపై కూర్చుంటాడు.]

[రంగానికి ఎడమ వైపునుండి ఒక వయసు మళ్ళిన వ్యక్తి ప్రవేశిస్తాడు. నెరసిన జుట్టు, వంటిపై ఒకే వస్త్రంతో వున్న ఆ వ్యక్తి యువకునితో-]

వ్యక్తి: ఎవరు నాయనా నీవు? ఏవిటో కేకలు వేస్తున్నావు. ఎందుకు బాధ పడుతున్నావు? ఏం కావాలి బాబూ నీకు?

యు: [తల పైకెత్తి చూసి] మీరెవరు? ఎవరైనా కానీ-నాకు సమాధానం కావాలి. నాకు 'నిర్వచనం' కావాలి.

మొ: దాని కోసమేనా బాబూ ఇంత కలత పడుతున్నావు.

యు: అవును. అయినా- నా ఈ కలతకు కారణం ఏమిటి? ఎందుకు నేను అందరిలా సుఖంగా ఉండలేకపోతున్నాను.

వ్యక్తి: నీ ప్రశ్న- అపనమ్మకం నుండి పుట్టిన నీ ప్రశ్న—

దానితో నీకు శాంతి లేదు బాబూ.

యు: నా ప్రశ్న- నా ప్రశ్న- దాని మూలంగా నాకు శాంతి లేదా? [అంటూ అతని వైపు నడుస్తూ ఉండగా కుడివైపు నుండి రెండవ వ్యక్తి ప్రవేశిస్తాడు. అతను మధ్య వయస్కుడు పాంటు షర్టు వేసుకున్నాడు.]

రెండవ వ్యక్తి: [మొదటి వ్యక్తిని ఉద్దేశించి] నువ్వా- నువ్వు ఇక్కడ ఈ యువకుని వద్దా మళ్ళ ఏదో కుతంత్రం ప్రారంభించి నట్లున్నావు]

[యువకునితో] నువ్వు ఎవరో కొత్త వాడిలా ఉన్నావు. జీవిత ప్రవేశానికి ఆరాట పడుతున్నట్లున్నావు. చూడూ— ఈ వయసు మళ్ళిన మనిషిని నమ్మకు- మోసపోతావు.

మొదటి వ్యక్తి : [శాంతంగా నవ్వుతాడు.]

యు : ఎవరు మీరు.

రెం. వ్య : నేనా? నేను- నీ ముందు నిలుచున్నాడే యితని ప్రత్యర్థిని. యంగ్‌మాన్- ఇతని మందహాసాలు చూసి మోసపోకు. అంతా నటన. ఎప్పుడూ కోపమే రానట్లు నటన. ఎక్కడలేని శాంతం అతని తలలోనే గూడు కట్టుకొన్నట్లు నటన. ఛీఛీ— ఎంత నటన.తన గొప్ప నిలబెట్టుకోవడం కోసం.

మొ.వ్య : [నవ్వుతూ] పోనీలే. నీ కోపం తీరిందా. నువ్వు కోపంగా మాట్లాడుతుంటే పసిపాప కేరింతలు గుర్తుకు వస్తున్నాయి. కాలం నీచేత ఈ కేరింతలు మానిపిస్తుందిలే. అప్పుడు నువ్వు యిప్పటి నీలాంటి వాళ్ళను చూసి నవ్వుకుంటావు.

రెం.వ్య : ఛీ! అపు. మనిషిలోని బలహీనతలను ఆధారం చేసుకుని భయపెట్టి వప్పించడానికి ప్రయత్నిస్తావు నువ్వు. నీ మాటలు నా దగ్గర కాదు. ఊహల్లో విహరించే నీ భాష్యాలకు రోజులు వెళ్ళిపోయాయి.

మొ.వ్య : కోపం ఎందుకు.ఒకప్పుడూ నేనూ నీలాంటి వాడినే. కాలం, అనుభవం అందరినీ ఒకే చోటకు చేరుస్తుంది. కొందరు ముందు, కొందరు వెనుక— కానీ అశాంతి ఎంత అమృతమైనది.


రెం.వ్య : అది శాంతి కాదు. నీరసం. జడత్వం.

మొ.వ్య : నేనూ ఒకప్పుడు నీలాగానే అనుకునేవాడిని.

రెం.వ్య : వద్దు. అలాంటి శాంతి నాకు వద్దు- అది మృత్యువు.

మొ.వ్య : కాదు. నిజంగా జీవితం మొదలు అక్కడే.

రెం.వ్య : ఇక చాలు. అది మానవుని అంతం. అక్కడ- అక్కడ నమ్మకంతో కూడిన మూఢత్వం. ఆ నమ్మకం నాలోని సృజనతను చంపేస్తుంది. అది నాకు అసహ్యం.




మొ.వ్య : ఇప్పుడు నీలో వున్నది సృజనత అనుకుంటున్నావు కదూ- పిచ్చివాడా— అది బాల్య చేష్ట. అహంకారం. కనుపించే నీకూ, నిజమైన నీకూ మధ్య వున్న పొర.

రెం.వ్య.: కనుపించే నేనూ- కనుపించని నేనూ, అలాంటిదేమీ లేదు. ఉన్నది ఒక్క నేనే. అవునులే- నీ మాటలకు ఆధారం కనుపించనిదే. చరిత్ర నీ గుట్టు బయట పెడుతుంది.

[ఆ ఇద్దరినీ కాసేపు ఉత్సాహంతో చూసిన ఆ యువకుడు నెమ్మదిగా విసుగు పొంది తల పట్టుకుంటూ]

యు : చాలు చాలు. ఇక మీ వాదనలు ఆపండి. మీ మాటలు నాకు అవసరం లేదు. నాకు కావలసినది ఒకటే. ఆ సత్యం మీకు తెలిస్తే చెప్పండి. లేకపోతే వెళ్ళిపోండి.

రెం.వ్య : [యువకుని ఉద్దేశించి] నీ తృష్ణ చూసి నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో నీకు సంపూర్ణ సహకారిని. అయితే బూజుపట్టిన యితని భావాలను మాత్రం నీ దగ్గరకు కూడా రానీయకు. ఇంతకూ నేను రాకపూర్వం ఇతదేమీ దుర్బోధ చేయలేదు కదా నీకు.

యు : దుర్బోధనో- ఏమో.కానీ నా అశాంతిని చూసి మాత్రం జాలి పడ్డారు. నా ప్రశ్న నా అశాంతికి కారణమని చెప్పారు.

రెం.వ్య : ఓ- నేను చెప్పలేదా. అనుకున్నంతా అయింది. చెప్పాడూ— నీ ఊపిరి నీకు ఆధారమైన 'ప్రశ్న' నీకు అశాంతి అని చెప్పాడు కదూ. నిన్ను-నిన్ను సమూలంగా నాశనం చేయడానిక సర్వప్రయత్నమూ చేశాడన్న మాట.

మొ.వ్య : నేను అతన్ని ప్రశ్న వదులుకోమని చెప్పలేదే. ఆ ప్రశ్న అతనికి శక్తి ఇవ్వలేదని చెప్పాను. ప్రశ్నతో జీవితాన్ని నిస్సారంగా వృధా చేసుకోవద్దని నా ఉద్దేశ్యం.

రెం.వ్య : దొంగమాటలు యిక కట్టిపెట్టు. జీవించడానికి- శక్తి యివ్వదట. నాకూ తోడుగా ప్రశ్న వుందే- నాకు శక్తి లేదేమిటి? (అంటాడు తన శరీరం వైపు గంభీరంగాచూసుకుంటూ)

మొ.వ్య : [నవ్వి] నేను ఆశక్తి గురించి కాదు చెప్పేది.పావం ఇతనికి మానసిక శక్తి లేక బాధ పడుతున్నాడు. భయపడుతున్నాడు. మనం తినే తిండి ఆ శక్తిని ఇవ్వలేదు.

రెం.వ్య : మానసిక శక్తి-మనసు ఏమిటి? ఈ శరీరం నుంచి ఉత్పన్నమైనది కదూ. నీ చుట్టూ ఉన్న మనుషులు నీశక్తి నీ ప్రశ్నకు ఉత్తేజం.నీకు కావలసిన శక్తి. నీలోనే.చరిత్రలోనే. పరిణామంలోనే ఉన్నది. దాన్ని అందుకో; ఉత్సాహంతో జీవించు.

మొ.వ్య : లేదు. పొరపాటు. నీకు కావలసిన నిజమైన సత్యం నీ శరీరానికీ, ఈ చరిత్రకూ, పరిణామానికీ అందనిది. ఉన్నతమైనది అన్నిటికీ కారణమైనది. అదే నీ శక్తి ఉత్సాహం, సృజనత....

[అని యింకా ఏదో చెప్పబోతూ వుండగానే దూరం నుంచి ఏదో భజన లాంటిది వినబడుతుంది. అందరూ అటు వైపు చూస్తారు. భజన పెద్దది కావడంతో మొదటి వ్యక్తి



తను చెప్తున్నది కూడా నిలిపి వేస్తాడు. కలయిక లేని ఆ భజనతో పాటు ముందు ఒక ముసలివాడు. వెనుక నలుగురు ఒక పాడెను ఎత్తుకుని ప్రవేశిస్తారు. వాళ్ళందరూ ఎవరినీ గమనించకుండా వెళుతునే వుంటారు. రంగం మధ్య వరకూ వచ్చిన ఆ ముసలితన్ని, యువకుడు ఆపి- కొంచెం ఆగి-

యు ; ఎవరు చనిపోయారు ?

ముసలివాడు : [బిగ్గరగా ఏడుస్తాడు]

యు : ఎవరు చనిపోయింది ? దగ్గర వాళ్ళా.

ము.వ్య : [ఏడుస్తూ] అయ్యో- ఓరి దేవుడో.

యు : నిన్ను బాధ పెట్టినట్లున్నాను. పోనీలే. వెళ్ళిపో.

ము.వ్య : [ఒక్కసారిగా ఏడుపు ఆపి] నా పెళ్ళాం బాబూ.

యు : నీ భార్యనా. పాపం. ఎలా చచ్చిపోయింది ?

ము.వ్య : జబ్బు చేసి పోయింది బాబూ. ఉన్నాన్నాళ్ళూ రెక్కలు ముక్కలు చేసుకుని కూడ బెట్టింది. ఒక్కనాడూ తన పొట్టకు తినలేదు. పిచ్చిముండ. చివరికి ఏం బావు కొంది? ఎవడి కోసం అంత కష్టపడిందో ఆడు దీన్ని కాదని యెల్లిపోయాడు.

యు : ఎవరి కోసం ఆమె అంత త్యాగం చేసింది ?

ము : దాని కొడుక్కోసం బాబూ. ఆడు పెద్దాడై మమ్మల్నొదిలి యెక్కడికో యెల్లిపోయాడు. పోయినా మాత్రం-పోనీలే. ఆడు సల్లగుంటే సాలంది బాబూ ఈ పిచ్చిది.

నలుగురిలో ఒకరు : [విసుక్కుంటూ] పదపద ముసిలియ్యా. మళ్ళీ మేం బోవాలి.

ము : ఆగండెహె. పెద్ద పుడిసి ఓ పక్క నడుగుతుంటే- ఏం దది-మర్యాదక్కర్లే [కొంచెం ఆగి. తల గోక్కుంటూ యువకునితో] బాబుగారూ- ఏదో ఈ ముసిల్దాని శవానికి ఓ రూపాయి దబ్బు లిప్పిస్తే- మిమ్మల్ని దేవుడు చల్లగా చూస్తాడు.

యు : ఇస్తానుగానీ. ఏదీ ఆ తల్లిని కొంచెం క్రిందకు దింపి చూపెట్టు.

ము : దించండ్రా. దించండ్రా. బాబుగారు సూస్తారంట. దీనికి సచ్చింతరువాత కూడా అదృష్టం వుంది. బతికి నన్నాళ్ళు కొడుక్కంత సదివించిందని ప్రతోళ్ళూ చెప్పుకున్నారు.

[అంతవరకు విసుగ్గా గొణుక్కుంటూ ఉన్న ఆ నలుగురూ పాడెను దించుతారు]

యు : [క్రిందకు వంగి శవం ముఖం పైని బట్టను తొలగించి చూస్తూ తనను తాను ప్రశ్నించుకొంటున్నట్లుగా]

చలనం లేని ఈ శరీరం. ఇప్పుడీ శరీరం ఆ తల్లి కాదా ? దీనిలో మనసు లేదా ? స్పందన లేదా ?

మొ.వ్య : లేదు. శరీరమంటూ, పదార్థమంటూ ఏదీలేదు. నిర్ణయించిన యాత్ర చాలించుకున్న ఈ కాయం సత్యంకాదు.




ఇన్నాళ్ళూ ఈ జీవితాన్ని నడిపిన ఆత్మ సత్యం. ఆ ఆత్మ పరమాత్మను చేరడం యోగం. పరమాత్మను తెలియడం జ్ఞానం.

రెం.వ్య : ఓహో. నీ ఉపన్యాసానికి మంచి సమయం దొరికింది ఇక నీ ఊహాగానాలు మాని నేలపైకి రా. ఈ శరీరంతో పాటే దానినుంచి పుట్టిన మేధస్సు చనిపోయింది. ఇన్నాళ్ళు ఈమెను నడిపింది ఆ మేధస్సే.

యు : కానీ- ఈమె మనసు- అదీ మేధస్సులోని భాగమేనా ? శరీరం లోనిదేనా ?

రెం.వ్య : అవును. నిష్కర్షగా అంతే. సామాజిక సంబంధంతో మేధస్సు మనసు అవుతుంది. ఆ మనసు కొన్నిసార్లు బలహీనతకు దారి తీయవచ్చు.

యు : అంటే- మనసు బలహీనతా ? ఈ తల్లి చేసిన త్యాగం బలహీనతా ?

మొ.వ్య : మనసు- మేధస్సు- ఇవి శరీరానికి సంబంధించినవి ఆత్మను అందుకోలేనివి. ఆత్మలేక మృత్యువులు. ఈ తల్లి జీవితం అలా జరుగవలసినవి జరిగింది. అంతే. బలహీనతా లేదు సమాజమూ లేదు.

రెం.వ్య : [కోపంతో] కారణం కోసం నువ్వు దగ్గరలో వెతకక ఆకాశానికి. పాతాళానికీ పోవడం-నీకిదో పెద్ద జబ్బు. ఆమె ఎందుకంత పాటుపడింది కొడుకు కోసం? కొడుకుని పెద్దవాడిని చేసేసిందని నలుగురూ తన పేరు చెప్పుకుంటారని కదూ. తరువాత తనను సుఖపెడతాడని ఆశపడి ఉంటదు.

[అతను మాటలు పూర్తి చేయక ముందే అంతకు ముందుగా ముసలతనికీ, అతనితో వచ్చిన నలుగురికీ మధ్య చెలరేగిన ఏదో ఘర్షణ పెద్దదవుతుంది మొదటి, రెండవ వ్యక్తులు, యువకుడు వాళ్ళ వైపు చూస్తారు. మొదటి వ్యక్తి శాంతంగా ఉండమన్నట్లు వాళ్ళకు సైగ చేస్తాడు.వాళ్ళు కొట్లాట ఆపినా నెమ్మదిగా గొణుక్కుంటూ తిట్టుకుంటూనే ఉంటారు]

యు : [యువకుడు మళ్ళీ శరీరం ముందు నిలుచుని] ఈ మాతృమూర్తి. ఈ త్యాగమయి. ఈ ప్రేమరాశి- ఈమె ఒక్క భౌతికత మాత్రమేనా ? లేక- లేక ఈ పదార్థం వెనుక అభౌతికమైన శక్తి- పదార్థం కాని శక్తి- ఏదైనా ఉన్నదా ?

ఈ ప్రశ్న- ఈ ప్రశ్న నేను భరించలేను. నాకు సమాధానం కావాలి. ఈ సత్యాన్ని ఎవరయినా చెప్పండి. నేను ఈ యుద్ధాన్ని భరించలేను.

మొ.వ్య : పిచ్చివాడా. ఎందుకీ దుఃఖం? ఏ కర్మ నిర్ణయింపబడినదో దానిని పూర్తి చేసుకుని ఈ శరీరాన్ని ఈమె వదిలి వేసింది. కనులకు కనబడే ఈ శరీరం ఒకప్పుడు లేదు. మరి కొంచెం సేపటిలో మట్టి అవుతుంది. క్షణభంగురమైన శరీరం అశాశ్వతం. శాశ్వతమైనది, సత్యమైనది ఆత్మ. దానికి మృత్యువు లేదు.

యు : అంతేనా. అంటే ఈమె తన జీవితంలో చూపించిన ప్రేమ. త్యాగం ఈమెకు సహజమైనవి కావా ? విధి నిర్ణ

యం మూలంగా ఈమె కొన్ని గుణాలు ప్రకటించిందా ? అయితే ఈ శరీరానికి వున్న విలువ ఏమిటి ? విధి క్రూరంగా ఈ తల్లిపై రాక్షసత్వం కూడా విధించి ఉండ వచ్చు కదా ?

రెం.వ్య : [ఆనందంగా యువకుని భుజాలు పట్టుకుని ఊపేస్తూ] ఓ యంగ్‌మాన్. వెరీగుడ్. ఎంత హేతుకత చూపించావు. చూశావు కదూ. కొంచెం నీ బుద్ధిని ఉపయోగిస్తే ఇతడు నీ ముందు ఒక్క నిముషం కూడా నిలువ లేడు.

-కర్మట. విధి అట. అశాశ్వతమట-ఎన్ని బూటకపు కపు మాటలు. ఒక్క తెలివితక్కువ ముసలిది తన చేతనవు తుందా లేదా అని ఆలోచించకుండా వస్తులుండి కొడుకువు పెద్ద చదువులు చదివించింది. ముందు చూపు కొంచెమైనా వుండవద్దూ. తరువాత వాడు తనను చూస్తాడా లేదా అనిన చేజేతులా చేసుకున్న ఈ ముసలిదాని జీవితంపై యితడి వ్యాఖ్యానం- ఛీ. ఛీ.

యు : అయ్యోయ్యో. వద్దు వద్దు. అలా అనకండి. ఈ తల్లి చేసిన త్యాగం తెలివితక్కువా? ఈమె ప్రేమ బలహీనతా? మరి అలా అయితే ప్రేమే లేదా?

రెం.వ్య : ఉండవచ్చు. కానీ ప్రేమ కూడా ముందు వెనుకలు చూసుకుని సాగాలి. నీ ప్రేమ మూలంగా నీవు సమాజానికి ఉపయోగపడాలి.


మొ.వ్య : ప్రేమ- ఓహ్- లేకపోవడమేమిటి. భగవంతుడు ప్రేమమయుడు అయితే ఏ ప్రేమ నుంచి స్వార్థం పుడు తుందో అది ప్రేమకాదు.

యు: అంటే ఈమె ప్రేమ స్వార్థపూరితమా ?

మొ.వ్య : కాకపోవచ్చు. కానీ బంధాలు పెంచే ప్రేమ విము క్తిని కలిగించ లేదు. నీవు బంధితుడవయినంత వరకు నీకు ముక్తిలేదు.

యు : పోనీ ఈమె జీవితంలో సత్యం వుందా ?

మొ.వ్య : ప్రతి జీవిలోనూ పరమాత్మ వున్నాడు. ప్రతి కద లికలోనూ అతను మెదులుతాడు.




యు : [మృతదేహం వైపు ఆశగా చూపుతూ మొదటి వ్యక్తి తో] అయితే నాకు చూపించండి.

మొ.వ్య : అమాయకుడా! ఏది అసత్యమైనదో అందులోనే సత్యం చూపించమంటున్నావు

యు : [రెండవ వ్యక్తి వద్దకు వెళ్ళి] పోనీ మీరు చూపండి. నాకు తెలుసుకోవాలని వున్నది. ఈ ప్రశ్న నేను భరింప లేను. మీరు చూపండి.

రెం.వ్య : తప్పకుండా. [పాడెవద్దకు ఇద్దరూ వెళతారు] ఏదీ. చూడు! ఈ శరీరం ఎన్నో ధర్మవిభాగాల కలయిక ద్వారా ఏర్పడింది. ఈ విభాగాలు పరిణామంలో పెంపొందాయి. అవి అంగాల ద్వారా. అంగాలు కణజాలాలతోనూ. చిట్ట చివరికి అన్నీ కణాలతోను ఏర్పడ్డాయి. మళ్ళీ కణంలో ఎన్నో సూక్ష్మభాగాలు. ఈ కణాలు ఒకచోట అన్నకోశం ఇంకోచోట గర్భకోశం. యింకోచోట మెదడు. యింకొక చోట....

మొ.వ్య : [రెండవ వ్యక్తి మాటలు పూర్తి చేయకుండానే] ఇది నువ్వు చెప్పేదేమిటి నేనూ చెబుతాను. అన్నమయ కోశం ఆనందమయకోశం....

రెం.వ్య : [పెద్దగా నవ్వుతూ] ఆనందమయకోశమట- అలాం టిదేమిలేదు. ఏదీ చూపించు.

మొ.వ్య : నీవు చూసింది ఉందనుకోవద్దు. నీ కనులకు కనబడ నిది లేదనుకోవద్దు. అంతా మాయ.

రెం.వ్య : మాయ-మాయ అంటూ మాయ మాటలు చెబుతావు. [యువకునితో] నీ కళ్ళతో పరీక్ష చేసి చూసుకో. [శవం ముందు మోకాళ్ళపై కూర్చుని] చూడూ [ముట్టుకుంటూ] ఈ కళ్ళు చూడు యివి లేవూ. ఈ చేతులు కాళ్ళు చూడు ఏదీ ముట్టుకుని చూడు[యువకుడు వంగి ముట్టుకొంటాడు] ఉన్నాయి కదా. అన్నిటినీ తవ్వుతూ ఈ చర్మం చూడూ- ఏదీ దీన్ని కాస్త కోసి చూద్దామా. లోపల ఏఏ భాగాలు ఉన్నాయో కనబడతాయి. ఆ- [అంటూ వుండగానే]

యు : [కోపంగా ముందుకు దూకి] ఆ- ఆ- ఆగండి. అయ్యో నా పెళ్ళాన్ని కోసి చూస్తావా ? దానికి ఏరే లోకంలో అయినా సుఖం లేకుండా చేస్తావా. నీ చేతులు పడిపోనూ. నిన్ను నేను నరికి పారేయకపోతే—

రెం.వ్య : [భయంతో దూరంగా జరిగి] చూడూ- ఈ ప్రయో గానికి నీ భార్య శవాన్ని యిస్తే విజ్ఞానానికి ......

యు : దాన్ని కాదుగానీ ముందు నిన్ను చంపి నీ శరీరాన్ని యిస్తానుండు. [అంటూ ఆ యువకుడు ఆవేశంతో రెండవ వ్యక్తి మీదకు వెళ్ళి కొట్టబోతుండగా- మూడవ వ్యక్తి ప్రవేశిస్తాడు. అతని వయసు కొంచెం మళ్ళినా ఎంతో గంభీరంగానూ. ప్రజ్ఞతోనూ ఉన్నట్లుగా కనిపిస్తాడు వచ్చి అందరినీ చూసి తలపైన ఉన్న పచ్చటోపీని లాల్చీజేబులో పెట్టుకుని కొంచెంసేపు ఆలోచించి వేగంగా ముందుకువచ్చి ఆ ముసలివాడిని ఆపడానికి ప్రయత్నిస్తూ అధికార యుక్తంగా]

మూడవ వ్యక్తి : ఆగు. ఆగు. ఏమిటది ? ఎందుకతన్ని కొడు

అందంగా పఠితలకా
నందంగా చదవని సుజనానికి పరమా
నందంగా కందాల్ర్వా
నేందుకు మనసాయె నాకు సిరిసిరి మువ్వా.
2. సిరిసిరి మువ్వలు రవళిం
చిరి శ్రీశ్రీగారు తద్రుచిర కవితామా
ధురిలో నా కలమును ముం
చి రచించెద కందములను సిరిసిరి మువ్వా.



చేవుంటే సత్కవితా
ప్రావీణ్యం చూపవలె అలాకాదంటే
ఆవిష్కరింపవలె శ్రీ
శ్రీ వంటి సుకవిని కృతుల సిరిసిరి మువ్వా.
దొక్కలు పగిలించగలుగు
ఫక్కున్ నవ్వించు తిట్లు పరిశీలింపన్
చొక్కపు ముద్దులతో నును
చెక్కిలిపై పంటిగాట్లు సిరిసిరి మువ్వా.

తున్నావు?
ము: వీణ్ణా— వీణ్ణి నరికి పారేస్తాను.
మూ.వ్య: ఆగు [అని గద్దిస్తూ ముసలివాడిని వెనక్కు త్రోసి] అసలేం జరిగింది అ- చెప్పరేం.
ము: [అతన్ని చూసి] అ— బాబుగారు మీరా!
మూ.వ్య: ఓరి- నువ్వ్రటా- ఏవిటీ- ఎందుకు కొడుతున్నా వితన్ని [అంటూ పరిస్థితి అంతా తన చేతుల్లోకి వచ్చేసిన దర్పంతో నిట్టూర్చి అక్కడున్న వాళ్ళందరినీ పరిశీలనగా చూసి చేతులు కట్టుకుని ఉన్న ముసలివాడిని గద్దిస్తూ] ఏరా మాట్లాడవేం. అసలేం జరిగింది?
ము: కాదు బాబుగారూ! నా పెళ్ళాం చచ్చి నేనేడుస్తుంటే. వీడు దాని శవాన్ని కోసి సూస్తాడంట. సూడండి బాబూ.
మూ.వ్య: [రెండవ వ్యక్తిని చూస్తూ గంభీరంగా కొంచెం తక్కువ అధికారంతో] ఏవండీ. ఏం జరిగింది?
రెం.వ్య: ఈ యువకుడు ఈ శరీరంలో సత్యం చూపమన్నాడు. సరే అని చూపబోయాను.
మూ.వ్య: [కొంచెం ఆలోచించి మళ్ళీ అందరినీ చూసి) అస లింతకూ ఏవిటిదంతా [అంటూ మొదటి వ్యక్తిని చూసి] మీరెవరండీ?
మొ.వ్య: నేను ఈ యువకుని వద్దకు మొదటగా వచ్చాను. అతని అశాంతికి కారణమయిన ప్రశ్నను గుర్తించాను.
రెం.వ్య: ఇతను ఈ యువకుడిని మోసం చేస్తుంటే చూడలేక నేనిదంతా చేయబోయాను.
ము: [రోషంతో అతని పైకి వస్తూ] ఏందిరా! నువ్వు చెయ్యబోయిందీ-
మూ.వ్య: ఆగరా ఆగు. ఏవిటిరా మర్యాద లేకుండా! ఇందాకట్నుంచి చూస్తున్నాను. ఆ పెద్దమనిషిని ఏరా అనీ. వాడు అనీ ఏవిటదీ! అ- కాస్త వళ్ళు దగ్గరుంచుకో.
ము: కాకపోతే చూడండి బాబూ. అదెంత పుణ్యం చేసుకున్న మడిసో. దానికి ఏరే లోకంలో కూడా సుకం లేకుండా సేస్తాడా యీడు. [అని చిన్నగా ఏడుపు మొదలెడతాడు]
మూ.వ్య: అసలు నువ్వాగరా కాసేపు [అంటూ యువకుని వైపు చూస్తూ] ఏమయ్యా! నువ్వేనా సత్యం తెలుసుకోవాలనుకొంది?
యు: అవును.
మూ.వ్య: (మొదటి వ్యక్తితో) ఏవిటండీ. ఏవిటి- అ- మీరేమిటి ఈ కుర్రాణ్ని మోసం చేయబోయారట.
మొ.వ్య: లేదు. 'సత్యం' ఏదో చెప్పబోయాను.
మూ.వ్య: [పాడె మోసుకు వచ్చిన నలుగురిని చూస్తూ] మీరెవర్రా [అని వాళ్ళెవరో అర్థమయినట్లుగా] సర్లే. సర్లే మీరుపోండి.
ము: బాబ్బాబు! వాళ్ళెవళ్ళు మోసుకెళతారు కాటికాడికి.
మూ.వ్య: నువ్వాగరా. చెప్తుంది నేను. నోరు మూసుకునుండు. ఒకసారి చెబితే అర్థం చేసికోవాలి. మనిషివా! గొడ్డువా! [అంటూ ఆ నలుగురినీ ఉద్దేశించి గద్దిస్తూ] మీరు పోండ్రా.

ము : సరిబాబూ. మీరు చెప్పింతర్వాత నేనెంత.

[నలుగురూ నిష్క్రమిస్తారు]

మూ.వ్య : ఓహో. అవన్నీ మాట సంగతి. చూడబ్బాయ్! మిమ్మల్నందర్నీ చూస్తోంటే నాకు చాలా ఆనందంగా వుంది. నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. సరే-యింతకూ మీకీ శవం కావాలన్న మాట.

యు : అవును. ప్రస్తుతం 'సత్యాన్వేషణకు' వేరే మార్గం లేదు.

మూ.వ్య : [అందరినీ మరొక్కసారి నిశితంగా చూసి] సరే-బావుంది. నేను మీకు తప్పకుండా సహాయం చేస్తాను. ఏమిటో కొన్ని చోట్ల చాలా నిస్వార్థంగా ఉండాల్సి వస్తుంది. పోనీలెండి. మంచి చేయాల్సి వచ్చినప్పుడు కాస్త నష్టపోక తప్పదు.

[ఎవరికీ అతని మాటలు అర్థం అయినట్లు కనబడదు. ఆ ముసలతను యింకా చేతులు కట్టుకుని తల వంచుకుని నిలబడి వుంటాడు]

సరేలే ఏదో ఒకటి చేయాలి కదా. [అంటూ ముసలివాని వైపు చూసి] నువ్వు యిట్లా రారా [అంటూ ఒక మూలకు తీసుకువెళతాడు అతన్ని. వాళ్ళిద్దరూ ఏం మాట్లాడుకుంటారో ఎవరికీ వినిపించదు. అంతసేపూ మిగతా వాళ్ళందరూ వాళ్ళనే చూస్తూ ఉంటారు. మూడవ వ్యక్తి ముసలి వానికి ఏదో నచ్చచెపుతున్నట్లుగా మాత్రం తెలుస్తుంది. కాసేపటికి యిద్దరూ మిగతా వాళ్ళ దగ్గరికొస్తారు. ముసలి వాని ముఖంలో ఆనందం కనిపిస్తూ ఉంటుంది]

మూ.వ్య : ఇప్పుడు నీకు తృప్తిగా ఉంది కద్రా. [అంటూ జేబులో చెయ్యి పెట్టి ఒక 'నోటు' తీసి యిస్తాడు. అతను తీసికోకుండా నసుగుతూ. చేతులు నులుపుకొంటూ నిలబడతాడు] ఓరినీ! గాడిద కొడకాని. నువ్వు తాగే నాటుకు యింత కంటే కావాలా [అంటూ యింకో నోటు తీసి యిస్తాడు. ముసలతను రెండింటినీ అందుకుని ఆనందంగా వంగి దణ్ణం పెడతాడు]

ఆ- ఆ- ఇక వెళ్ళు నువ్వు. ఆగాగు. నువ్వు నన్నే మింగుతావు [అంటూ దగ్గరున్న 'ఫైల్' లోంచి కాగితం తీసి] కింద ఒక వేలిముద్ర వదేసిపో [అంటూ 'పెన్' జేబులోనుంచి తీసి ముసలి వాని కుడిచేతి బొటన వ్రేలికి సిరా పూస్తాడు. ముసలివాడు మూడవ వ్యక్తి చూపించిన చోట కాగితం మీద వేలిముద్ర వేస్తాడు]

మూ.వ్య : 'ఇక వెళ్లొచ్చు నువ్వు (ముసలతను ఆనందంగా వెళ్ళబోతూ. శవం వద్దకు వెళ్ళి 'అయ్యో' అని ఏడుస్తాడు) ఇంకెందుకులే వెళ్ళు. ఆ డబ్బుతో తాగి చావబోకు-ఆ-కాస్త తిండీ బట్టా చేసుకో.

(ముసలతను నిష్క్రమిస్తాడు.)

మూ.వ్య. : (తృప్తిగా నిట్టూర్చి) ఆ. ఇప్పుడిక మీ సమస్య తీరిందికదా ఇక మీ పని చేసుకోండి. ఏవిటో ఈ సేవలో పడి అన్నాహారాలు కూడా మరిచిపోతాను. సరే-ఇక వెళ్తాను ఎప్పుడైనా అవసరమైతే పిలవండి నన్ను (అంటూ వాళ్ళు ఏమైనా అడుగుతారేమో. అడిగితే వెంటనే వరం ఇచ్చేద్దామనే భంగిమలో నిష్క్రమిస్తాడు.)

[రంగంపై మళ్ళీ ముగ్గురే మిగులుతారు. తోడుగా ఈసారి ఆ తల్లి మృతదేహం ఉంటుంది. ఆ సందిగ్ధతలో వాళ్ళంతా మాట్లాడలేక నిలబడతారు. వాళ్ళ ముఖాల్లో తటపటాయింపు కనబడుతుంది]

యు : (నెమ్మదిగా) ఏమిటిదంతా—ఎందుకిలా జరిగింది. ఏదో తప్పుచేసి-నట్లనిపిస్తుంది నాకు.

రెం.వ్య : అమ్మయ్య అన్ని సమస్యలూ తీరాయి. ఇక మనం మొదలెడదామా. —ఇందాక ఎంత వరకూ వచ్చామూ.

మొ.వ్య : ఇంకా నువ్వు ఆ భ్రమలోనే ఉన్నావా. అసత్యమైన శరీరం అమ్మబడినా. సత్యమైన ఆత్మను ఎవరూ కొనలేరు. ఇందులో నువ్వు ఇంకేం చూపిస్తావు?


రెం.వ్య : ఛీ ఛీ. ఇంకా నీ శుష్కవాదనలు ఆపవుకదా.

యు : ఇంకా మీరు వాదించుకొంటూనే ఉన్నారా? నాకేమిటో అంతా అసహ్యంగా ఉంది. (దిగులుగా) ఇంతకూ నాకు సత్యమేమిటో తెలియనే లేదు.

[రెండవ వ్యక్తి యువకుడిని నెమ్మదిగా శవం వద్దకు నడిపించుకుపోతాడు. ఇద్దరూ మోకాళ్ళు దాని ముందు కూర్చుంటారు. మొదటి వ్యక్తి చిరునవ్వు నవ్వి ఒక మూలకు పోయి పద్మాసనంలో కూర్చుని జపం ప్రారంభిస్తాడు. ఎవరూ ఏమీ మాట్లాడక ముందే ఇంతకు ముందే నిష్క్రమించిన మూడవవ్యక్తి ప్రవేశిస్తాడు. ఇంతలోనే అతని వేషం మారి ఉంటుంది. ఈసారి అతను, లాల్చీ జుబ్బాలతోపాటు. పైన కోటు వేసికొన్నాడు. తలపై తెల్ల టోపీ ఉంది]

మూ.వ్య : (బాధపడుతున్నట్లుగా) అరెరె! ఇలా అయితే, మీరు ఎలా పని చేస్తారు? ఎంతసేపని క్రింద కూర్చుంటారు. (అంటూ వెనక్కు తిరిగి) రండిరా రండి. ఇటు తీసుకు రండి (ఇద్దరు ఒక బల్లను మోసుకొని ప్రవేశించారు.)

ఒరే! ఆ బల్ల అక్కడ పెట్టి, శవాన్ని దాని మీద పెట్టండి



# సిరిసిరి మువ్వలు

అంట్లాపి తిట్లతో ఛట్
ఫట్లాడించె తెలుగు కవిత; ప.తల పొట్టల్
చిట్లేలా లోలో ఏ
డ్చేట్లా నవ్వించి చంపె సిరిసిరి మువ్వా.
ఒకనాడా కవితల్ చదు
వు కొనుచు కవితా సుషుప్తిపొందితి; ఆ కూ
రుకు పాటుకోన కాన్పిం
చి కొంటినొక పగటికలను సిరిసిరి మువ్వా.
ఆ పగలిటి కలలో శ్రీ
శ్రీ ప్రత్యక్షమ్మయి సిగరెట్టిస్తూ నా
తో పలికె నిట్లు షాంపేన్
చేపెడి తియ్యని పలుకుల సిరిసిరి మువ్వా.
"ఓరీ కవితా భ్రష్టా!
నే రాసిన సిరిసిరి శతిని చదివినావా?
ఆ రీతిగ కాపీ చే
సే రెటిస్తాను రాయి సిరిసిరి మువ్వల్.
శ్రీశ్రీ మువ్వా శతక మ
తి శ్రీ గాకుండ చేసితే మువ్వ: ఈ కా
వ్య శ్రుతి ఫలితం నాకు, ఋ
షి శ్రేష్టుల కీర్తి నీకు! సిరిసిరి మువ్వా.
భారద్వాజస గోత్ర
ప్రారబ్ధంబల్ల మనల వంటి కవులు పు
ట్టారు; తల తిక్కవిత్వ
స్త్రీకు మగలము మనము;సిరిసిరి శిష్యా.
అంచేత మరేం సందే
హించక నే రాసినట్లు ఇమ్మీడియట్లీ
(ఇమ్మీ+ఇడియట్+అట్లు)
సంచిక పేజీల్లోన ర
చించెయ్ కార్టూను కవిత సిరిసిరి శిష్యా.
మరణించిన నన్నిట్లా
స్మరణిస్తే నీకు నేను శాశ్వత కవితా
జ్వరమిస్తా! తీస్కోరా
సిరా దురద రాసి రాసి సిరిసిరి శిష్యా."
అని తానంతర్థా నిం
చి నంతనే మేల్కొని సిరిసిరి మువ్వల్‌లే
ఖన మొనరించాలని చ
చ్చి నట్లుగా పూనుకొంటి సిరిసిరి మువ్వా.

(వాళ్ళు ఆ పని చేసి నిష్క్రమిస్తారు) ఇప్పుడు ఎంత చక్కగా ఉందో చూడండి.

యు : (బల్లను పరీక్షగా చూస్తూ) ఏవిటండీ! దీని మీద ఏదో వ్రాయించారు. (చదువుతాడు) ధర్మకేసరిగారి తండ్రి ధర్మదాతగారి ధర్మం.

మూ వ్య : (సిగ్గుపడుతున్నట్లు) ఏదో-మా తండ్రిగారి పేరు దాని మీద వ్రాయించ వలసిందే అని అందరూ బలవంతం చేసారు— నా కిష్టం లేకపోయినా.... (ఎవ్వరూ ఏమీ మాట్లాడరు. ఇదంతా ప్రక్కనే జపం చేసుకొనే మొదటి వ్యక్తి ఏ మాత్రం కదల్చినట్లు ఉండదు. మూడవ వ్యక్తి తెచ్చి పెట్టుకున్న నవ్వుతో నిష్క్రమిస్తాడు.)

[ఈసారి ఇద్దరూ నుంచుని బల్ల మీది ఆ శరీరాన్ని చూస్తుంటారు రాత్రి-పగలు. నెమ్మదిగా వెలుగు రంగంపై నిండింది. మళ్ళీ మూడవ వ్యక్తి హడావిడిగా ప్రవేశిస్తాడు. ఈసారి తలపై ఎర్రటోపీ ఉంటుంది. అతని వెనుక ఇంకొక వ్యక్తి చేతిలో ఒక పెట్టెతో ప్రవేశిస్తాడు.]

మూ.వ్య : ఓ-మీ పని సక్రమగా సాగుతుందను కొంటాను. మీకు సహాయంగా-ఇదిగో ఇతన్ని (నాలుగవ వ్యక్తిని చూపుతూ) తీసి కొచ్చాను. ఇతను శాస్త్రంలో మంచి ఉద్దండుడు. (అతని వైపు తిరిగి) ఏవయ్యా-ఇక నువ్వే వేశే పనిలో ప్రవేశించు- సరే నేవెళ్తాను. నాకవతల బోలెడు పనులున్నాయి (అంటూ హడావిడిగా నిష్క్రమిస్తాడు.)

[శాస్త్ర నిపుణుడు అని పరిచయం చేయబడ్డ ఆ నాలుగవ వ్యక్తి ముందుకు వచ్చి.]

నాలుగవ వ్యక్తి : నమస్కారం! నాపని చెప్పండి. చేస్తాను.

యు : మీరెవరు? ఆయన మీకెట్లా తెలుసు?

నా.వ్య. : నాకు అతను తెలియదు. నన్నే అతను వెతికి తీసుకొచ్చాడు.

యు : మిమ్మల్ని వెతికాడా?

నా.వ్య. : అవును. అదంతా యిప్పుడెందుకు? నా అవసరం నన్నిక్కడకు రప్పించింది. నా పని చెప్పండి.

రెం.వ్య : ఇది ఒక ముసలావిడ శరీరం. దీనిలో సత్యాన్ని చూపెడతానని ఈ యువకునికి నేను మాట యిచ్చాను. ఇందులో సత్యం నాకు తెలుసు-కానీ-

నా.వ్య. : సరే లెండి! నా పని అర్థమయింది. ఇక మొదలెడతాను (అంటూ తనతో తెచ్చిన పెట్టెతీసి రెండు కత్తులు తీస్తాడు.)

[రాత్రి-పగలు
రాత్రి-పగలు
రాత్రి-పగలు
రాత్రి-పగలు]

[రంగస్థలంపై వెలుగు నిండినప్పుడల్లా నాల్గవ వ్యక్తి ఆ శరీరాన్ని కోయడం కనిపిస్తుంది. అతను ఏదో చెబుతూ కూడా ఉంటాడు. యువకుడు ఉత్సాహంగా బల్లపైకి వంగి చూస్తుంటాడు. రెండవ వ్యక్తి కూడా అప్పుడప్పుడు ఏదో చెబుతూ ఒకసారి జపంలో మునిగిన మొదటి వ్యక్తిని యువ



కుడికి వ్యంగ్యంగా చూపుతాడు అతను. ఒకసారి కళ్ళు తెరిచి వీళ్ళ వైపు చూసి, చిరునవ్వునవ్వి మళ్ళీ తన ధ్యానంలో మునిగిపోతాడు.]

[రంగంపై వెలుగు నిండింది. మళ్ళీ మూడవ వ్యక్తి ప్రవేశిస్తాడు. ఈసారి అతను ఫుల్‌సూట్‌లో ఉంటాడు. అతని చేతిలో ఒక బోర్డు ఉంటుంది. వెంట యిద్దరు యువకులు కూడా ప్రవేశిస్తారు.]

మూ.వ్య. : (నవ్వుతూ) ఓహోహో! చాలా సంతోషంగా ఉంది. (వెంట వచ్చిన వాళ్ళను పరిచయం చేస్తున్నట్లుగా) 'వీడు నా తమ్ముడు' 'వాడు నా బావ మరిది'. ('వాడు', 'వీడు'లను ఉద్దేశించి) మీరు ఇద్దరూ యిక్కడే ఉండి అంతా నేర్చుకోండి. నేను చెప్పినదంతా మరచిపోకండి (అని నవ్వుతూ, చేతిలో ఉన్న బోర్డు బల్లముందు పెడతాడు.)

యు : ఏమిటిది. ఏదో వ్రాయించారు (చదువుతాడు) ధర్మదాత గారికుమారుడు ధర్మకేసరి గారి ధర్మం (ఆశ్చర్యంగా చూస్తాడు.)

మూ.వ్య : (సిగ్గు నటించి) ఏదో అందరూ బలవంతంచేసారు. ఆ-వస్తాను. నేను మీ కోసం ఏదైనా చేస్తాను- అవసర మైతే తప్పకుండా పిలవండి. ఇక వెళ్తాను. (అంటూ బోర్డు వైపు తృప్తిగా చూసుకొని గంభీరంగా నిష్క్రమిస్తాడు.)

[రాత్రి-పగలు
రాత్రి-పగలు
రాత్రి-పగలు
రాత్రి-పగలు]

[ఇంతకు ముందు లాగునే అందరూ ప్రవర్తిస్తారు. ఈసారి కొత్తగా వచ్చిన యువకులు యిద్దరూ మాత్రం ఏమీ పట్టనట్లుగా దూరంగా నుంచుని మాట్లాడు కొంటూ ఉంటారు. ఒకసారి స్నేహంగా, యింకోసారి పోట్లాడుకొంటున్నట్లు, యింకోసారి దూరంగా, యింకోసారి స్నేహంగా]

[రాత్రి]

[దూరంగా ఎక్కడో హృదయ విదారకమైన కేకలు : "అమ్మా అమ్మా" అంటూ]

[పగలు]

[అందరి దృష్టి ఆ కేకలు వినపడినవైపుకు మరలి ఉంటుంది. మొదటి వ్యక్తి కూడా ధ్యానం చెదరి లేచివచ్చాడు. చిరిగిపోయి, ధూళి ధూసరితాలయిన బట్టలు వేసికొన్న ఒక నిర్భాగ్యుడు ఒక్క దూకుతోవచ్చి 'అమ్మా' అని అరుస్తాడు.

కొడుకు : అమ్మా!

యు : ఎవరు నువ్వు?

కొ : నా తల్లి ఎక్కడ?

మొ. వ్య. : ఎవరు నాయనా నీవు ?

కొ : నా తల్లి ఎక్కడ? చనిపోయిన ఆమె శరీరాన్ని నా తండ్రి అమ్మివేశాడట మీరెవరయినా చూశారా? ఆమెను ఎవరు కొన్నారు? మీకు తెలుసా? చెప్పండి.

[అందరూ నిశ్చేష్టులవుతారు]

కొ : చెప్పండి! మీకు తెలుసా?

[కొంతసేపు అందరినీ మౌనం ఆవరిస్తుంది. యువకుడు నోటి మాటలేక అతనికి బల్లవైపు చూపిస్తాడు.]

కొ : [బల్లవద్దకు వెళ్ళి] ఏవిటిది? ముక్కలు ముక్కలైన శరీరం- ఆ- (భయకంపితుడై) మా అమ్మా!! (అని అరుస్తూ కుప్పలా కూలిపోతాడు. అందరూ ఒక్కసారిగా అతని చుట్టూ మూగుతారు. చిన్న కోలాహలం చెలరేగుతుంది. నాల్గవ వ్యక్తి, తన పెట్టెలోనుంచి నీళ్ళసంచి తీసి అతని ముఖంపై నీళ్ళుజల్లగా, నెమ్మదిగా అతను తేరుకుని కూర్చుంటాడు.)

కొ : (ఏడుస్తూ) అయ్యో!

మొ.వ్య. : సమాధానపడు.నాయనా! అంతా అయిపోయిన తరువాత వచ్చావు.

కొ : (పెద్దగా ఏడుస్తూ) అమ్మా! అమ్మా!

యు : (అతని భుజంపై చేయివేసి ఓదార్చుతూ) ఊరుకో.

కొ : అయ్యో! నా తల్లి విలువ తెలిసికొని వచ్చిన సమయంలో యిదా నేను చూసేది-బాబూ-ఏవిటిది. నా తల్లిని ఎవరు యిలా ముక్కలు ముక్కలుగా చేసారు.

(ఎవరూ మాట్లాడరు)

చెప్పండి! ఎందుకిలా చేసారు?

యు : ఇప్పుడంతా నా తప్పనే అనిపిస్తుంది.

రెం.వ్య. : ఎవరి తప్పులేదు సత్యాన్వేషణలో యిలా జరిగింది (కొడుకుని ఉద్దేశించి) అయినా యిప్పుడేమయింది? ఈ శరీరాన్ని ముక్కలు చేసామే కానీ, అన్ని ముక్కలూ యిక్కడే ఉన్నాయి.

మొ.వ్య. : బాధపడకు నాయనా! ఈ శరీరం భ్రాంతి. పశ్చాత్తాపంతో ఆమె ఆత్మకు నీవు దగ్గరయ్యావు.

వాడు : ఏవిటిదంతా. బోర్ గా వుంది.

వీడు : ఇంకా మా సంపాదనే మొదలు కాలేదు.

కొ : [యువకుని భుజాన్ని ఆసరాగా చేసికొని లేచి నిలుచుని బల్లవద్దకు వెళ్ళి చూసి చేతులతో ముఖం కప్పుకొని ఏడుస్తాడు.]

ఎక్కడ? నా తల్లి ఏది? ఈ తునకలలో నా తల్లిని చూపించండి [అంటూ అందరినీ దీనంగా అడుగుతాడు]

[రాత్రి-పగలు]




కొ : [కన్నీళ్ళు అపుకొంటూ] అయ్యా! మీలో ఎవరైనాసరే నా తల్లిని తిరిగి యివ్వండి. ఇందులో నా తల్లి ఎక్కడో చూపించండి.

యు : అసలెందుకు యిలా చేసుకొన్నావు?

కొ : ఎందుకంటే- అంతా నా చేతిలోనే ఉన్నదనుకొన్నాను.

యు : నీ తల్లి నీకోసం ఎంతో త్యాగం చేసిందట.

కొ : ఆమెను స్మరించడానికి కూడా అర్హుణ్ని కాను. నన్ను భగవంతుడు కూడా క్షమించడు.

యు : అసలేం జరిగింది? నీకోసం అంత చేసిన తల్లిని కాదని ఎందుకు వెళ్ళిపోయావు?

కొ : ఆమెను అర్థం చేసికోలేక- అహంకారంతో.

యు : ఆమెను అర్థం చేసికోలేవా?

కొ : అవును. నా కోసం తన జీవితాన్ని ధారపోసింది నాతల్లి- కానీ. కానీ [తనను తనే అసహ్యించుకొంటూ] నేను ఆమెను ఎంత అసహ్యించుకొన్నాను.

యు : ఎందుకు?

కొ : ఆమె బురదలో ఉందనుకొన్నాను. ఆమె జంతువులా గుడ్డిగా జీవిస్తుందనుకొన్నాను.ఆమె మట్టికుండలో అన్నం వండినా, ఆ చేతులతో పేడతో యిల్లు అలికి ముగ్గులు వేసినా నాకు అసహ్యం అనిపించేది.

యు : మరి యిప్పుడు?

కొ : ఆమె పెట్టిన అన్నం తిని పెరిగాను. చివరికి ఆమెనే అసహ్యించుకొన్నాను. దూరంగా వెళ్ళిపోయాను. తిరిగి, తిరిగి- ఎంతో పెరిగిపోయాననుకుంటూ తిరిగిన తరువాత -నాకు తెలిసింది నేను ఏమి కోల్పోయానో- ఆమె ఎవరో నాకు తెలిసింది. ఆమె వెనుక వున్న మహాశక్తి ఏమిటో అప్పుడు అర్థం అయింది నాకు. అప్పటికే శక్తిహీనుణ్ని అయిపోయాను. మళ్ళీ ఆ శక్తితో నా జీవితాన్ని నిర్మించుకోవాలనీ, నా తల్లిని గౌరవించాలనే వచ్చాను. కానీ, ఆమె నాకు దక్కలేదు [ఏడుస్తూ]ఆమె శరీరం కూడా ముక్కలు ముక్కలు చేశారు మీరంతా కలిసి-ఇక నా జీవితానికి అర్థం ఏది!

యు : మరి నువ్వు ఎందుకు వెళ్ళిపోయావు?- ఇదంతా నీ మూలంగా కదూ.

కొ : అవును. అంతా నా మూలంగానే. కానీ- కానీ- నేను ఎందుకు యిలా అయిపోయాను? నా తండ్రి ఎందుకిలా అయిపోయాడు? మీరంతా ఎందుకలా అయిపోయారు?

నా.వ్య.: ఎవరి తప్పు లేదు. కాలం- అంతా అదే చేస్తుంది, అన్నింటినీ అదే మరిపిస్తుంది.

రెం వ్య : [నాల్గవ వ్యక్తిని ఉద్దేశించి] నువ్వు కూడా 'కాలం-విధి' అంటావా. ఇంతసేపూ ఈ శరీరాన్ని కోసి మాకు చూపించిన నువ్వు కూడా- నువ్వు- యిలాంటి వాడివనుకోలేదు.

నా.వ్య : [నీరసంగా] నేను ఈ బల్ల ముందు ఒకరిని- బయట ఒకరిని.

యు : మిమ్మల్ని మీరే మోసం చేసుకుంటున్నారా?

# సిరిసిరి మువ్వలు

ఏనుగు నడిచిన దోవం
టే నడపీనుగ నడమటనే శ్రీశ్రీలా
గా నవ్వు కవిత్వం వ్రా
సే నని తల పూనుకొనుట సిరిసిరిమువ్వా.
నవ్వించాలని రాస్తే
నవ్వుల పాలైన చాలు, నాయీ కవితల్;
బువ్వం బంతులకై క్లా
సివ్వాలా నవ్వులాట సిరిసిరి మువ్వా.
ఇల్లా అనుకొని ఈ ప
ద్యా ల్లిఖియించం గొనకొని అందుకుభావాల్
చల్లిను కుకవులకు కవితా
చిల్లంగిని నుత్తివేతు సిరిసిరి మువ్వా.
సుకవుల నెందరొన్నే పే
రు కొనిన శ్రీశ్రీకి మించి లోకంలో మం
చి కవి యెవడని యెదద నుం
చి కొలుతు శ్రీశ్రీ సుకవిని సిరిసిరిమువ్వా.
తన మతములో కుకవిగా
జిన్న నిశ్చయించి అందుకు
ఉదా॥తనే తన గొప్పన్
గొనియాడి పరుల న్యూనత
జెనకిన విన్నెన్న దగును శ్రీశ్రీ మువ్వా.
కుకవులు లేకుంటే మరి
సుకవుల యోగ్యత తెలియదు;కుక్తులు లేవో
ఇక ముత్యాలెక్కడ పెం
చి కొందువని కుకవినెంతు సిరిసిరిమువ్వా.
తెలుగు కవి గాని వానికి
తెలుగు కవిత చదవబోవి ధీయుక్తునకున్
తల యొగ్గి భక్తితో దో
సిలి బట్టి నమస్కరింతు సిరిసిరి మువ్వా.
వా' వత్తు పలుకజాలని
యావత్ప్రజసామ్యవాదమందురు;స్వామ్యం
పై వాదమసలది గ్రహిం
చేవా బాగుపడతావు సిరిసిరి మువ్వా!
మస్కాల్ కొడుతూ వంగిన
మస్కారాలు పెడుతూ అమాయకులన్నీ
బాస్కెట్లో వేస్కోదే
శీస్కిమిద తిరుగులేదు సిరిసిరి మువ్వా!

నా.వ్య : ఏమో-నేనేం చెయ్యను ?
రెం.వ్య : ఛీ ఛీ.
నా.వ్య : [ఏడుస్తాడు]
యు : ఏడుస్తున్నారా ? ఎందుకు ?
నా.వ్య : [తమాయించుకొని] చనిపోయిన నా బిడ్డ జ్ఞాపకం వచ్చింది.
యు : చనిపోయిందా ?
నా.వ్య : అవును అప్పుడు ఏడ్చాను. ఆ తరువాత ఈ బల్ల ముందు యంత్రంలా నిలబడ్డాను. మళ్ళీ యిప్పుడు ఏడ్చాను. [తలయెత్తి] నాకు ఏదో అర్థం అవుతుంది. తృప్తిగా ఉంది.
యు : [ఆశతో] ఏవిటిది. చెప్పండి- సత్యమా ?
నా.వ్య : [కన్నీళ్ళు తుడుచుకుంటూను. మాట్లాడడు]
రెం.వ్య : సిగ్గుగా లేదూ. ఎంత బలహీనత.
మొ.వ్య : అంతా భ్రమ, బంధన.
యు : నాకు ఏదీ అర్థం కావడం లేదు. 'సత్యం' ఏది ?
వాడు : [విసుగుతో] ఏవిటిదంతా గొడవ.
కొ : అయ్యా. నా తల్లిని నాకు యిచ్చివేయండి.
[కాసేపు మౌనం]
నా.వ్య : తీసికొని వెళ్ళు.
మొ.వ్య : వెళ్ళి కర్మకాండలు జరుపుకో. ఆమె మరణించ లేదు. ఆత్మను ఎవరూ చంపలేరు. ఆ ఆత్మ బలంతో నువ్వు మళ్ళీ బ్రతుకు.
రెం.వ్య : లేదు, లేదు. ఆమె మరణించింది.నీ బలంతో నువ్వు బ్రతుకు. చరిత్ర బలంతో బ్రతుకు.
కొ : ఇప్పుడు ఆలోచించే శక్తి నాకు లేదు. ఆ శరీర ఖండాలే నాకు యివ్వండి. తీసికొనిపోతాను.
[ఇంతలో మూడవ వ్యక్తి ప్రవేశిస్తాడు. అతని దుస్తులు మళ్ళీ మారిపోయి వుంటాయి]
మూ.వ్య : ఆగండి. ఏవిటిదంతా. నేను లేననుకొన్నారా ? అంతా వింటూనే ఉన్నాను. ఈ బల్లనాది. ఈ శవం నేను కొన్నాను. ఈ బోర్డు నాది. నేను కదూ, మీకిన్ని నదుపాయాలు చేసింది. మీరెవరు, ఈ శవాన్ని యిచ్చి వేయడానికి ?
యు : పాపం! ఆమె అతని తల్లి అట.
మూ.వ్య : కావచ్చు. కానీ ఆమెను ఏం చేయాలో చెప్పే అధికారం నాకు ఒక్కడికే ఉంది. మీరెవరు ?
కొ : లేదు, లేదు. ఆమె నాకు కావాలి.
మూ.వ్య : వీల్లేదు. కొన్నట్లుగా నా దగ్గర రసీదు కూడా ఉంది కోర్టుకు వెళ్ళినా గెలువలేవు నీవు.
కొ : చివరకు ఆమె మృతదేహం కూడా నాకు దక్కదా?
యు : చూడండి. అతను చాలా బాధపడుతున్నాడు ఇచ్చివేద్దాం.
మొ.వ్య : ఎందుకీ శరీరంపై యింత భ్రాంతి? ఇచ్చివేయండి.
రెం.వ్య : దానితో మన పని కూడా అయిపోయింది ఇచ్చి వేయండి.
నా.వ్య : అవును. దాని పని అయిపోయింది తీసికెళ్ళనీయండి.

రాష్ట్రం బాలవిధవయిం
దష్ట్రా-నేతయగు దాన్ని తగులుకునే ఏ
త్వాష్ట్రంగాదైనా కో
షిప్రెట్రిచెయి నువ్వుగూడ సిరిసిరి మువ్వా!
సంగీతం సాహిత్యం
పొంగు స్తనాలైన పుస్తకవులు స్వస్తనమా
ర్ధంగికులై శృంగాటక
శృంగారం చేయుచుండ్రి సిరిసిరి సుకవీ!
సాపేక్షక సిద్ధాంత
శ్రీ పారంతోడ కర్మసిద్ధాంతం బా
గా పోల్చి చూడు బుధని
క్షేపం విధిగా లభించు సిరిసిరి శాస్త్రీ!
ఈ లోకం కొంపలు త్ర
వ్వే లుచ్ఛాగాళ్ళ నెల్ల వేళలలోనూ
చాలా యిదిగ దగుల్బా
జీలంటూ గౌరవించు సిరిసిరి గారూ!
ప్లాటో కౌటిల్యాదరి
స్టాటల్ రూసో హెగెల్ చటులమార్క్సెంగెల్స
పాతాలకు లొంగని దుః
స్టేటు సుసెకాస్టు ఘోస్టు సిరిసిరి కులమా!
విద్యాశాఖా శవమును
వైద్యుడొకడు పొట్టకోసి పరికింపగ ర
క్తద్యుతి 'వర్ణ'మ్ముమన్ దృ
ష్టి ద్యోతము కాకపోయె సిరిసిరి డిగ్రీ!
ఒక చీరలోని చపలా
క్షికి- అసలు చీరలేని చెలికీ, తేడా
ని కనుగొన లేని వాణ్నిర
సికరాజని పిలువ వలెను సిరిసిరి రసికా!
శిష్యులు మార్క్సిస్టులలో
స్పష్టంగా కళ్ళకు కనబడుతున్నా మా
ర్క్సిస్టులు యావన్మందీ
శిష్టులుగా కానబడరు సిరిసిరి క్రామేడ్!
ఏం చెప్పేది కలిప్రభా
వం-చిన్నా పెద్దా విలువలు మారెను పో!
కంచాలకన్న యిప్పుడు
చెంచాలది పెద్ద చెయ్యి సిరిసిరి గరిటా!

మూ.వ్య : ఆ-ఏవిటిది. అసలు ముందు నన్ను మాట్లాడ నీయండి సరే-చూడూ ఇంతమంది చెప్తున్నారు ఒకపని చేద్దాం. అసలు నీకు దీనిపైన ఏ అధికారమూ లేదు. ఏదో జాలిపడి- పోనీలే —ఈ ముక్కలలో ఏదో ఒక ముక్క తీసికొని వెళ్ళు.

కా : అయ్యో! నాపై జాలి చూపండి.

మూ.వ్య : చెప్పానుగా. ఏదో ఒక ముక్క తీసికెళ్ళు.

నా.వ్య : (కొడుకును ప్రక్కకు తీసుకు వెళ్ళి) చూడూ- అతను ఎవరి మాటా వినడు ఏదో ఒకటి తీసికెళ్ళు.

కా : అంతేనా....సరే మీరే ఏదో ఒకటి యివ్వండి-నా తల్లికి గుర్తుగా- ఆ మూర్తిని ఎప్పుడూ స్మరించుకొనేట్లు ఎంతో పదిలంగా దాచుకొంటాను.

నా వ్య సరే నువ్వే చూసుకో- ఇదిగో ఈ గుండె చూడు (బల్ల దగ్గరకు వెళ్ళి చూపిస్తాడు) తీసికెళ్తావా?

యు : ఆమె హృదయం యిదేనా? ఇందులోనే ఉందా?

కా : అవును? నా తల్లి మనసు యిదేనా? అదే అంటే తీసికెళ్తాను ఆలోచించే శక్తి నాకిప్పుడు లేదు.

నా.వ్య. : అదంతా నాకు తెలియదు. పోనీ ఈ మెదడు తీసికెళ్ళు దీనితోనే ఆమె ఆలోచించింది.

యు : ఆ తల్లి మాతృత్వం, త్యాగం యిక్కడినుండేనా పుట్టింది?

కా : అవునా? అయితే అదే తీసుకువెళతాను.

నా.వ్య : చూడండి. నన్ను ప్రశ్నించ బోకండి. నేనుదేనికీ సమాధానం చెప్పలేను. [గద్గద స్వరంతో] కావాలంటే చూడు. ఇది కాలేయం. ఇది జీర్ణకోశం. ఇది రక్తనాళం. ఇవి ఎముకలు- ఇవి— ఇవి [అంటూ ఏడుస్తాడు]

యు : [రెండవ వ్యక్తిని ఉద్దేశించి] అయితే మీరే చెప్పండి. ఇందులోనే సత్యం ఉందన్నారు. అన్నీ పోగొట్టు కొన్న యితన్ని ఈ శరీర భాగాల్లో ఏది తీసి కెళ్ళమంటారో చెప్పండి.

రెం.వ్య : ఎందుకిలా శేనిపోనివన్నీ ఊహించుకొంటారు. అసలు ఏది తీసికెళ్ళినా ఒకటే తీసికెళ్ళక పోయినా ఒకటే.

మొ.వ్య : కాదు కాదు. ఈ కాయానికి కర్మ జరిగి తీరవలసిందే. ఈ కుమారుని ద్వారా ఆమె ఆత్మ మళ్ళీ ఈ మానవుల మధ్యకు వస్తుంది. నాకు నమ్మకంగా ఉంది. యుగయుగాలుగా నిర్మితమైన, సత్యమైన మాతృమూర్తి మరణింపలేము? నాకు ఆ ఆశ ఉంది. ఆ బలంతోనే మళ్ళీ మనం కొత్త జీవితాన్ని ప్రారంభిస్తాం.

రెం.వ్య : లేదు ఆమె చనిపోయింది. ఆమె ఇక ఎవ్వరికీ ఏమీ చేయలేదు. ఇక ఆ వాదనలు అనవసరం.

నా.వ్య : పోనీ ఈ భాగాల్లో ఏది అతను దాచుకోవాలో చెప్తే అతడు దాన్ని తీసికెళతాడు. మీలోనే ఎవరో ఒకరు చెప్పండి.

మొ.వ్య : ఈ పైన కనబడే భౌతికత ఆమె కాదు. అతడు

ఆమెను అర్థం చేసుకుంటే చాలు. అప్పుడు ఆమె సంపూర్ణ శరీరం అవసరం అర్థం అవుతుంది.ఆమె మళ్ళీ జీవిస్తుంది. అతనికి మళ్ళీ శక్తి వస్తుంది.

రెం.వ్య : లేదు. నీవు ఏది ఆమె కాదంటున్నావో ఆమె అదే ఆమె చనిపోయింది. ఇక మళ్ళీ జీవించాలను కోవడం అసంభవం, మూర్ఖత్వం.

కొ : అయ్యా. నేను ఇక్కడ జీవచ్ఛవంలా ఉన్నాను. నాకు యిప్పుడు ఏ శక్తిలేదు. నా తల్లి శరీరాన్నయినా యివ్వండి. ఈ బాధను నేను భరించలేను.

రెం.వ్య : సరే- నేను చివరిగా చెప్తాను విను. ఈ శరీరంలో సత్యం యింతే. ఈమె చనిపోయింది. ఇక జీవించదు. ఆ అవసరం కూడా లేదు. వెళ్ళి నీ జీవితం నువ్వు నిర్మించుకో.

కొ : కాదు కాదు ఆమె అవసరం నాకు ఎంత ఉందో మీ కెవ్వరికీ అర్థం కాదు.

యు : [రెండవ వ్యక్తిని అనుమానంగా చూస్తూ) ఇందులోనే సత్యమంతా ఉందన్నావు. ఇప్పుడు దీని అవసరమే లేదంటున్నావు.

రెం.వ్య : ఇప్పుడూ అదే చెప్తాను. పరిణామ చరిత్రలో ఆమె ఎంత సత్యమో గుర్తించమన్నాను పరిణామాన్ని ఆపడానికి చేసే ప్రయత్నాన్ని ఖండించాన్ను ఇప్పుడు దాని అవసరం నిజంగానే లేదు.

యు : నాకు స్పష్టంగా లేదు సరిగా చెప్పండి.

కొ : అవును అతను చెప్పేది నిజమే.కాలం పదాలలో మార్పు లేకుండానే వాటి అర్థాలను మారుస్తుంది. వాటి విలువలను మారుస్తుంది.

మూ.వ్య : [విసుగుతో] ఇంకా ఈ వాదనలన్నీ ఎందుకు? [అంటూ కొడుకు వైపు చూసి. వరం యిచ్చినట్లుగా] చూడు-నీకు ఈ ముక్కలనీ యిచ్చేస్తున్నాను. తీసికెళ్ళి నీకిష్టం వచ్చినట్లు చేసికో.

కొ : నా కంతే చాలు. తీసుకుపోతాను [గద్గద స్వరంతో] నా కంతే చాలు [అంటూ బల్లవద్దకు వెళ్ళి తన తల్లి శరీర ఖండాలను ఒకచోటకు చేర్చుతూ ఉంటాడు.మూడవ వ్యక్తి మూటకట్టుకోమన్నట్లుగా తన పై పంచె తీసి యిస్తాడు. కొడుకు అది తీసికొని మూటకట్టడానికి ప్రయత్నిస్తుండగా యువకుడు వెళ్ళి సహాయం చేస్తాడు.]

వీడు : [మూడవ వ్యక్తితో) మా కెన్నో ఆశలు చూపావు. ఏదీ జరుగలేదు.


మూ.వ్య : మీరు బాధపడకండి. ఇది కాకపోతే యింకోటి. [కొడుకు మూటను భుజంపై వేసుకొంటాడు.యువకుడు అతనికి సహాయం చేస్తాడు]

యు : నేనూ వెళ్తున్నాను.

మూ.వ్య : ఎక్కడికి?


With Best Compliments From





INDIA BLOCK MAKERS

Rama Rao Street· Gandhinagar, VIJAYAWADA-3.

Phone ; 72295

# సిరిసిరి మువ్వలు

"గాంధీ గార్తాగ్గూడదు
బ్రాందీ" అన్నారన విని త్రాగిన వాడౌ
గాంధీగారిది తాగొ
చ్చేంది అని ప్రశ్న వేసె సిరిసిరి విస్కీ!

గణం విరిగిపోయిందని
గొణుక్కు, జగణాన్ని ముందుకూర్చి, ఒకవిల
క్షణ కందం చేశా, ద
క్షిణ యిమ్మది నచ్చెనేని సిరిసిరి పద్యం!

ప్రఫుల్ల చంద్రముఖి యొకతె
ప్రిఫేసు లేకుండ వచ్చి పెనవేయగ, వ
ట్టి పూలు గాదల వాటుగ
సిఫార్సు లేదని శరించె సిరిసిరి!

అరాజకీయ తరాజులు
గరమ్మసాలా ముఠాలుకట్టి ప్రజాస్వా
మ్య రాజ్యరమనేల్లో త్రో
సి రాజన తయారయారు సిరిసిరి మంత్రీ!

తెలుంగు నాటక రంగం
తలంప మూడునటులారు నాటక సంఘ
ముక్కలై ప్రవర్తిల్లగ చూ
చి లేవిడీ కొట్టనేల సిరిసిరి నటుడా!

క్రికెటు స్కోరడుగక పూ
ర్తి కాదు ఉభయకుశలోపరి; ఎలక్షన్లో
టికెట్టు దొరకక పట్టిం
చికో దగదు ప్రజల బాధ సిరిసిరి మిస్టర్!

మందగమనలకు పరుగుల
పందాలను పెట్టిరన్న పట్టదు, గుర్ర
ప్పందాలలో సమాధిని
చెందిన హయమేధయతికిసిరిసిరిజాక్‌పాట్!

ఎట్లా వస్తుంది సమత
పాట్లూ ఓట్లూ ఒకరికి పంచి కరెన్సీ
నోట్లూ రూలింగ్ పార్టీ
సీట్లూ వేరొకరు కొనగ సిరిసిరి ఓటర్!

ఎరువులు గాబట్టి ఇరుగు
పొరుగుల నుండి మనమెరువుగ గొనుచున్న
మెరువులను దీనిలో అ
చ్చెరు వేమున్నదిమునుగగసిరిసిరిచెరువూ!

యు : ఇతనితోపాటు సత్యం తెలిసికోవడానికి.

మూ.వ్య : నీ కోసం కదూ, యిక్కడ యిన్ని ఏర్పాట్లు చేసింది. ఎక్కడికి కెళ్తావు నువ్వు?

యు : నాకు కావలసింది ఇక్కడ దొరకదనిపిస్తుంది. అన్నీ ఒకటే అనిపిస్తూంది. దేనికీ సంబంధం లేదని కూడా అనిపిస్తూంది. ఏమిటో- అంతా కృత్రిమంగానూ, స్వార్థపూరితంగానూ కనబడుతూంది. నేనువెతుకుతున్న జీవనసూత్రం, నాకు కావలసిన సత్యం నాకు ఇక్కడ కనబడలేదు.

[అని యువకుడు 'కొడుకు'కు ఆసరా యిస్తూ వెళ్ళబోతాడు. మూడవ వ్యక్తి తను చేర్చిన యిద్దరు యువకులనూ పిల్చి యువకుని చూపించి ఏదో చెబుతాడు. వాళ్ళిద్దరూ యువకుడి వద్దకు వెళ్ళి—]

వాడు : చూడూ. ఇక్కడే వుండు. ఆయన చెప్పారుగా "ఇది కాకపోతే యింకోటి ['వీడి'ని చూపిస్తూ] ఇక్కడుండి అంతా నేర్చుకుంటే వీడికి మంచి ఉద్యోగం యిప్పిస్తా నన్నారు.

వీడు : [వాడిని ఉద్దేశించి] నీకు మాత్రం మంచి కట్నం యిప్పిస్తాననలేదేమిటి ?

వాడు : సరేలే.మనమీద మనం పితూరీలు చెప్పుకోడమెందుకు? ఇతనికి నువ్వు కూడా చెప్పు! వెళ్ళొద్దని.

యు : [నెమ్మదిగా నవ్వి] నేను వెళతాను [అంటూ బయలుదేరతాడు కొడుకుతో]

మొ.వ్య : పాపం- సాధన లేని ఈ యువకుని చూస్తుంటే జాలి వేస్తుంది.

రెం.వ్య : నువ్వు వేసేది వెనుకంజ. ముందుకు కాదు. నువ్వు వెళుతున్నది వెనుకకు-

వాడు : ఎందుకొచ్చిన బాధలు!

వీడు : చక్కగా మనతో ఉండి ఉద్యోగం చేసుకోక.

మూ.వ్య : చేతకాని తెలివితక్కువ దద్దమ్మ!

[ఈ మాటలన్నీ వింటూ యువకుడు, కొడుకు నెమ్మదిగా నిష్క్రమిస్తారు. కాసేపు మౌనం]

మూ.వ్య : సరే-సరే మీ పని కానియ్యండి. [వాడిని, వీడిని ఉద్దేశించి] మీరిద్దరూ యిక్కడే ఉండదోయ్.నేచెప్పానుగా 'ఇదికాకపోతే యింకోటి'. [నాల్గవ వ్యక్తిని ఉద్దేశించి] మీరు చెప్పండి వీళ్ళకు. నేవెళతాను. అవతల చాలా పనులున్నాయి.

నా.వ్య : ఇంకెవరికి చెప్పను? తెలుసుకోవాలనుకొనేవాడు వెళ్ళిపోయాడు.

మూ.వ్య అదేమిటి? వీళ్ళిద్దరూ లేరేమిటి- కానీయ్యండి, కానీయ్యండి అసలు నిన్ను యిక్కడకు తెచ్చింది ఎవరు? నేను కదూ- ఆ- ఇక ఎక్కువ మాట్లాడవద్దు.

నా.వ్య : అవును. చెబుతాను. అవసరం నాది. కానీ వీళ్ళకు 'ప్రశ్నే. లేదు. ఇక సమాధానం' దేనికి?వీళ్ళలో 'యుద్ధం' లేదు- ఇక శాంతితో వీళ్ళకు అవసరం ఏమిటి?- అయినా చెబుతాను [అంటూ తన పెట్టె తెరుస్తాడు]



## రెండవ అంకం

[రంగస్థలం : చీకటి రాత్రి శ్మశానం. ఏవేవో పక్షులు, జంతువులు చేసే ధ్వనులు, అప్పుడప్పుడు హోరు గాలి చేసే శబ్దంవినిపిస్తుంటాయి. రాత్రి గడుస్తుంది. రంగమంతా నెమ్మదిగా వెలుగు నిండుతుంది. రంగస్థలానికి ఒక వైపుగా, ఒక వ్యక్తి తలమోకాళ్ళ మధ్య ఉంచుకొని రాతిపైకూర్చునిఉంటాడు. ఒక ప్రక్కగా కొంచెంముందుగా ఈసల్‌పై కాన్వాస్ అమర్చబడి ఉంటుంది. ప్రక్కనే ఒక సంచి. అతని తీరు చూస్తోంటే, ఏదో చిత్రం గీయాలని అక్కడకు వచ్చి ఉత్తేజం రాకనో, విషయం దొరకకనో విపరీతమైన ఆలోచనలతో కూర్చుని ఉన్నట్లుంటుంది.

మరొక వైపునుండి, తన తల్లి శరీర ఖండాలను మూటలో భుజంపై వేసికొని ఆ నిర్భాగ్యపు కొడుకు, ప్రశ్నతో వేదనపడే యువకుడు ప్రవేశిస్తారు. కొడుకు హృదయం బద్దలయ్యేలా కన్నీరు కారుస్తుంటాడు. యువకుడు అతని భుజంపై చేయివేసి నడిపిస్తుండగా, ఇద్దరూ రంగస్థలం మధ్యలోకి వస్తారు. కొడుకు అతన్ని గమనించక పోయినా, యువకుడు మాత్రం అతన్ని చూస్తాడు]

యు : చూడు! ఈ ప్రదేశం బావుంది. ఇక్కడ నీ తల్లిని పూడ్చుదామా.

కొ : [ఏడుస్తూ] అయ్యో ఇంకెక్కడి తల్లి! నేనే ఆమెను హత్య చేసాను. ఆ పాపం నాదే! నాపై అంత ప్రేమను కురిపించిన ఈమెను ముక్కలు ముక్కలుగా చూడవలసి వచ్చిందే. చివరకు నేను చూపించే కృతజ్ఞత ఈ ముక్కలు పూడ్చడమా.

# సిరిసిరిమువ్వలు

పల్సునుజూడక పేషెంట్
పర్సును చూస్తూ చికిత్స స్టార్ట్ చేసే డా
క్టర్పనబడే రెచెడ్ క్రి
చెర్స బడా కర్పు మనకు సిరిసిరి రోగి!
పట్కాలతోడ హాయమును
జెట్కా వెనకాల కట్టి చెల్ చెల్ మంటూ
చట్కారీ మేధావులు
చిట్కా తత్వాలు పాడు సిరిసిరి గురుడా!
లాయర్లకు జడ్జీలకు
న్యాయం విలువ తెలుసును కనక పౌరుల క
న్యాయం పంచుచు న్యాయ
స్త్రేయం చేస్తారు తాము సిరిసిరి ప్లీడర్!
మిడిల్ మిడిమిడి మనీషులు
లొడాలొడా చదివి చెత్తలో వేసిన అ
ప్పడాల పత్రికలను నం
జి దోక్కానెను రోడ్డుగొడ్డు సిరిసిరి ఎడిటర్!
అధికార భారవాహులు
శ్లథ చైతన్యులు ప్రభుత్వరంగ శకారుల్
బధిరాంధక కుళపోపా
స్తి ధూర్తులెవరో తెలుపుము సిరిసిరి
రెడ్ టేప్!

చల్లని పరిపాలనకై
పల్లెల నెలకొల్ప గ్రామపంచాయతులం
దెల్లెడల నవతరించిరి:
చిల్లర దేవుళ్ళు వేలు సిరిసిరి మైగాడ్!
స్కంధగత శిరోభార ధు
రంధరులై వట్టి అనుకరణ విద్యా దు
ర్గంధిలు తా యువకులు, కి
ష్కింధా వాసుల కు గురులు సిరిసిరి
స్టూడెంట్!

ప్రేతానికి ప్రేమెందుకు?
పీతకు కో టేరులాటి పీఠంటే సం
ప్రీతా? లంజకు లాంగ్వే
జీతో పని యేమిటుంది? సిరిసిరి శాస్త్రీ!

[చిత్రకారుడు తలఎత్తి నిర్వికారంగా కాసేపు చూసి మళ్ళీ అతని సమాధిలోకి వెళ్ళిపోతాడు. అతనికి ఏ బాధ ఉన్నట్లు కనుపించదు. ఆ కొడుకు యింకా ఏడుస్తూ, దుఃఖంలో ఏం చేయాలో కూడా తెలియనట్లుగా ఆ మూట ముందు పడి ఉంటాడు.

యు : [కొడుకు వద్దనుంచి లేచి, చిత్రకారుడి వద్దకు వెళ్ళి] ఏమండీ.

చి : [నెమ్మదిగా తల యెత్తి] ఊ.

యు : ఎవరు మీరు? ఇక్కడున్నారు.

చి : ఊ [తల మళ్ళీ మోకాళ్ళ మధ్యలో దూర్చేస్తాడు]

యు : ఎవరైనా చనిపోయారా?

చి : .... .... ....

యు : పాత జ్ఞాపకాల బాధనా?

చి : .... .... ....

యు : [కాన్వాస్ వైపు చూసి] ఆదేమిటి యిక్కడ? ఇక్కడ ఎవరు చిత్రాలు వేసేది? ఈ సరంజామా అంతా మీదా?

చి : [తన సమాధి నుండి లేవకుండానే] ఊ

యు : అయితే మీరు చిత్రకారులన్నమాట.

చి : [విసుగ్గా] అవును [అంటూ లేచి సోమరిగా నిల్చుంటాడు తన కాన్వాస్ వైపు చూస్తూ]

యు : అదేమిటి! ఈ శ్మశానంలోనా నువ్వు బొమ్మలు వేసేది!

చి : చూడు బాబూ! నువ్వు ఎవరినో పూడ్చడానికో, కాల్చడానికో వచ్చినట్లున్నావు. వెళ్ళి నీపని చూసుకో.

యు : [వినకుండానే] అసలిది శ్మశానమని మీకు తెలుసా.

చి : [కాన్వాస్ నుండి దృష్టి మరల్చకుండానే] తెలుసు కాబట్టే వచ్చాను.

యు : [ఆశ్చర్యంగా అతనివైపూ, కాన్వాస్ వైపు మార్చి మార్చి చూస్తూ] ఏమిటిలా అదేపనిగా చూస్తున్నారు. అక్కడింకా ఏమీ వెయ్యలేదు మీరు.

చి : అవును మొదలెడదామని చూస్తున్నాను. ఇంతవరకూ ఏమి చిత్రించడమా అని ఆలోచిస్తున్నాను. ఇప్పుడిక విషయం దొరికింది. చూడూ, నన్ను ఈ చిత్రం వేసుకోనీ [అంటూ సంచిలో ఉన్న తన కుంచెలు వగైరా సరంజామా అంతా బయటకు తీస్తాడు.]

యు : [ఆశ్చర్యంతో] మేము వచ్చినప్పుడు కూర్చున్నారు. ఇప్పుడు నిలుచున్నారు. ఇంతలో నీకు అంత పెద్దకాన్వాస్ నింపే విషయం దొరికిందా?

చి : నేను వేయదలచుకొన్న చిత్రానికి ఈ కాన్వాసు చాలదేమో.

యు : అంత విషయమా ఏమిటది?

చి : బాధ

యు : బాధా! ఇంతలో దాన్ని చిత్రించాలని కోరిక ఎలా పుట్టింది నీకు.

చి : [కాన్వాసు నుండి దృష్టి మరల్చకుండా, అంతవరకూ ఏడ్చి ఏడ్చి పడిఉన్న కొడుకు వైపు వేలుచూపించుతూ]

# సిరిసిరి మువ్వలు

అయోమయ భావనాకృత
భయంకర జటాటవీ కపాలురు- హిప్పీ
కుయోగులు; వారికెల్ల జీ
జియాను తగిలించవలెను సిరిసిరి జూలపాల్!
నాదీ నీదీ క్రిందది
పైది జననం మరణము బ్రహ్మం భూతం
వేదాంతమెల్ల ఉల్టా
సీదావాదాల బాధ సిరిసిరి మిధ్యా!
విప్ర కులజులిట గాయ
త్రీప త్యాగము సలుప హరేక్రిష్ణపై
అప్రాచ్యుడొకడు దానిని
క్షిప్రంగా తాల్చినాడు సిరిసిరి భక్తా!



లంచానికి మంచానికి
మంచి అనుప్రాస కోసమై వెదుకగ నా
కెంచేతో ఎదలో భా
సించె ప్రపంచమను మాట సిరిసిరి లౌక్యం!
ఏష్యం చెపుతానని చ
క్షుష్య చిపుకు చేయిపట్టి చూస్తూ ఒక జ్యో
తిష్యుడు తన గతమూ మరచె
శిష్యా విన్నావటోయి సిరిసిరి మరులన్!
మనదేశ రాజకీయా
లను కవనించాలనుచు తలపగానే భ
ళ్ళున వాంతి వచ్చెనా వ్రా
సిన పద్యానికి............ డాష్ డాష్!
గరం గరం వస్తువుతో
పరాపరా రచనచేసి పారేస్తేనే
సరా? జరా భావించుము
సిరా ధరా-పేపరు ధర సిరిసిరి రచనా!

ఎస్. కె. చంద్రసేన

అదిగో చూడు! ఎవరిదో రోదన-యిప్పుడే ఆగింది. ఆ మనిషి దుఃఖాన్నే చిత్రించ దలచుకొన్నాను—నన్ను మాట్లాడించకు. ఆ బాధతో యిప్పుడు నేనీ కాన్వాస్ నింపాలి.

యు : బాధతో కాన్వాస్ నింపుతావా? [నవ్వి- అర్థంకానట్లు చూచి- నవ్వి] అయినా నీవు ఇంతవరకు అతన్ని సరిగ్గా కూడా చూడలేదు పైగా అతని బాధతో కాన్వాస్ నింపుతానంటున్నావు.

చి : మనుషుల్ని చూసి చూసి విసుగు పుట్టింది. ఇప్పుడు వాళ్ళ రంగుల ప్రతీకలు మాత్రమే చిత్రిస్తున్నాను [అంటూ అంతకు ముందే బయటకు తీసిన 'పాకెట్'లో రంగులు కలుపుకోవడం మొదలెడతాడు]

యు : [ఒక మూలకు వెళ్ళి తనలో తాను] ఇతని మాటలు వింటుంటే యితనికేదో 'సత్యం' తెలిసి నట్లుంది. అడుగుతాను!- [దగ్గరకు వెళ్ళి] చూడండి—

చి : వద్దు వద్దు! నన్ను ఏ ప్రశ్నా అడుగవద్దు.

యు : [ఆశ్చర్యతో] ఆ- కానీ నేను ప్రశ్నించబోతున్నట్లు మీకెలా తెలుసు?

చి : తెలుసు. ఎంత మంది ముఖాల్లో భావాలను చిత్రించాను! సుఖాలను, దుఃఖాలను, భయాలను ఓహ్ ఎవరో ఇద్దరు ప్రవేశించారు. అందులో ఒకరిది రోదన- బాధ. ఇంకొకరు నా వద్దకు వచ్చి- 'నువ్వు ఎవరు ఇక్కడేంచేస్తున్నావు. యిప్పుడేం చిత్రాలు' అని ప్రశ్నించారు. అంటే అతను ఆ దుఃఖంలో మునిగి అనుభవించలేదు.

యు : అంటే ఆ ఒకరు నేనే కదూ— అతని దుఃఖాన్ని నేను అనుభవింప లేదంటున్నారా?

చి : లేదు. నువ్వు ఆ దుఃఖాన్ని దూరం నుంచి చూశావు అంతే.

యు : కానీ, అతనితో పాటు ఇంత దూరం వచ్చి- లేదు లేదు అనుభవించాను.

చి : అతనికి దగ్గరగా నుంచుంటే, అతని దుఃఖం నీదయిందనుకొన్నావు కదూ. పొరపాటు. నువ్వు అతని దుఃఖాన్ని అర్థం చేసికొని ఉండవచ్చు. అనుభవించలేదు.

యు : [రోషంతో] అనుభవించలేదా? అర్థం మాత్రమే చేసికొన్నానా? అయినా ఎలా చెప్తావు నువ్వు?

చి: [తెచ్చిపెట్టుకున్న సహనంతో] చూడూ! మీరు ఇద్దరు వచ్చారు కదా. దుఃఖంలో మునిగిన అతనికి నేను కనబడనే లేదు. నువ్వు వచ్చిన పని మరచి నేను కనబడితే మళ్ళీ నా ధ్యాసలో పడ్డావు. ఇప్పుడు తెలిసిందా అనుభవించడానికీ అర్థం చేసుకోడానికీ తేడా?

యు : [ఆలోచిస్తూ] అయినా నేను ఏదో ప్రశ్నతో బాధ పడుతున్నానని మీకెలా తెలుసు?

చి : చెప్పానుగా.

యు : ఎప్పుడు? చెప్పనే లేదు.

చి : సరేలే. నిన్ను చూసి. నీ నడవడి చూసి.

యు : [వ్యంగ్యంగా] మనిషిని కొంచెంసేపు చూసి అతని గురించి తెలుసుకునే అలవాటు కాబోలు మీకు.

చి : లేదు. ఒకప్పుడు చాలా కాలం క్రితం ఎన్నో గంటలు,

రోజులు. కొన్నిసార్లు నెలలు.సంవత్సరాలు చూసి మనిషిని చిత్రించే వాడిని. ఇప్పుడు ఎక్కువసేపు పరిశీలించే అవసరం కలగడం లేదు.

యు : తొందర ఎక్కువయి పొరబడితే-

చి : నిజమే. కావచ్చు. అయినా నేను వాదించదలచుకోలేదు. వాదన మూలంగా ప్రయోజనం లేదని తెలుసుకొని చాలా కాలం అయింది.

యు : [కోపంగా] మీ అభిప్రాయం తప్పని తెలుసుకుని దిద్దుకొనే అవసరం ఉండవచ్చని కూడా అనిపించదా మీకు?

చి : [నవ్వుతూ చేతిలోనిది క్రింద పెట్టి] పోనీలే- ఇప్పుడు మొదలెడతాను. నేను నీ గురించి.నీ ప్రశ్న గురించి చెప్పినది తప్పా? చెప్పు. అబద్ధం చెప్పి నన్ను మోసం చేయవచ్చును కోవద్దు. నిన్ను నువ్వు మాత్రం మోసం చేసుకోవద్దు.

యు : [ఆలోచించి తికమకపడి] అది సరే- పోనీండి.

చి : [నెమ్మదిగా నవ్వుతాడు] సరే పోనీలే. నన్ను చిత్రం వేసికోనీయి. [అంటూ కుంచెను మళ్ళీ చేతిలోనికి తీసికొంటాడు. కొడుకు మూర్ఛనుండి తేరుకుని మళ్ళీ కాసేపు ఏడుస్తాడు.]

చి : నీ స్నేహితుడు లేచినట్లున్నాడు. వెళ్ళి మీ పని కానీయండి.

యు : (అతని వద్దకు వెళ్తాడు. నెమ్మదిగా పిలుస్తాడు. అతను ఏడుస్తూ. ఏడుస్తూ మళ్ళీ స్పృహ కోల్పోతాడు) అతను మళ్ళీ పడిపోయాడు. [కొంచెం ఆగి] అయితే మీరు దుఃఖాన్ని చిత్రిస్తున్నారా?

చి : చెప్పానుగా. అవునని.

యు : ఇంతకు ముందెన్నడూ చిత్రించలేదా?

చి : ఎంత చిత్రించినా మిగిలే వాటిలో యిదొకటి. ఎన్నిసార్లు చిత్రించినా తృప్తి నీయనిది—అంతం లేక మనుష్యజాతిని వెంటాడేది.

యు : మీరు విసుక్కోనంటే ఒకటి అడుగుతాను.

చి : అడుగు.

యు : మీరిప్పుడు అర్థం చేసికొన్న బాధను చిత్రిస్తున్నారా? లేక అనుభవించిన బాధను చిత్రిస్తున్నారా?

చి : [నీరసంగా నవ్వి] ఎప్పుడో కొంతకాలం క్రితం దుఃఖాన్ని అనుభవించాను. ఇప్పుడు ఆ అనుభవం సహాయంతో యింకొకరిని అర్థం చేసికొంటున్నాను. [అనుమానంగా అతనివైపు చూస్తూ] చూడగా నేను నిన్ను మాటలతో నొప్పించినట్లుంది.

యు : లేదు, లేదు. చెప్పండి.ఇంతకూ నేను కూడా 'సత్యాన్ని' తెలుసు కోవాలనే ఉన్నాను.

చి : తెలుసు. గుర్తించాను.

యు : ఎలా?

చి : నీ ప్రశ్న మూలంగా

యు : అంటే, నాలాంటి వాళ్ళను చాలా మందిని చిత్రించ ఉండాలి మీరు.

## ఆశాలత

నిన్ను చూస్తుండే ఓ ప్రియా
అజంతా శిల్పమూ
అనిపిస్తుంది ఓ క్షణం!
కదిలే ఆ కనురెప్పల
కదలిక చూశాక.
మనసున్న మగువవనీ.
ముగ్ధ మనోహర సుందరివేననీ
అనిపిస్తుంది మరుక్షణం!
అందుకే ఆశపడుతున్నా నీకై
అది తీరేదాకా జీవిస్తా నీ కొరకై!!



—'స్వప్న'

చి : నీ వయసులో ఆలోచించేవాళ్ళను ఎంతోమందిని చిత్రించకుండా నిన్ను అంత తేలికగా గుర్తించగలనా?

యు : [ఉత్సాహంతో] అంటే నాలో అంత గుర్తింపగల గుణం ఏమిటి?

చి : తరువాత చెప్తాను. ఈ చిత్రం వేయనీ.

యు : ఆ దుఃఖ చిత్రమేనా? వేయండి. కానీ ఆ దుఃఖానికి వెనుక చాలా కథ ఉంది—అది కూడా వినరూ.బహుశా,అది కూడా తెలిస్తే మీ చిత్రం యింకా బావుంటుందేమో.

చి : ప్రతి బాధకు వెనుక ఏదో ఒక కథ ఉండే ఉంటుంది.

యు : కానీ ఈ కథ మీకు చాలా ఆశ్చర్యంగానూ ఉత్సాహంగానూ ఉండవచ్చు. అయినా కొంచెం సేపు వినకూడదా?

చి : సరే—చెప్పు.

యు : [మూటవైపు చూపుతూ] ఈ మూటలో ఒక మాతృమూర్తి శరీరం ఖండ ఖండాలుగా ఛేదింపబడి ఉంది.

చి : [బాధ కూడిన స్వరంతో] ఓ— అవునా? ఎందుకలా జరిగింది?

యు : [ఉత్సాహంతో] సరే- మొదటి నుండి చెప్తాను. అసలిదంతా నాతో మొదలయింది. నేను 'సత్యం' ఏమిటి అనే ప్రశ్నతో అశాంతితో—


చి : ఆగు. ఆగు. ఎలాగూ బాధను చిత్రించాలను కొన్న 'మూడ్' పాడయింది. ఇక ఈ వేళ ఏ చిత్రం వేసూలి ఏదీ వెయ్యకపోతే నాకు శాంతి లేదు.

యు : మీరు ఎప్పుడూ ఏదో ఒకటి వేస్తూనే ఉంటారా?

చి : అవును. లేకపోతే నాకు శాంతి లేదు.

యు : ఈ శ్మశానంలో ఎన్నాళ్ళనుండీ యిలా ఉన్నారు?

చి : గుర్తులేదు ఎన్నోరాత్రులు. ఎన్నో పగళ్ళు.




యు : పోయి పోయి ఈ ప్రదేశాన్ని కోరుకున్నారా?

చి : [నిట్టూర్చి] ఇక్కడకు ఎంతమంది ఎన్ని అనుభవాలతో వస్తారనుకొన్నావు బయట ప్రపంచం నుండి యిక్కడకు వచ్చిన కొత్తలో భయాన్ని, మృత్యువును మాత్రమే చిత్రించేవాడిని. తరువాత అంతకు ముందు బయట ప్రపంచంలో చిత్రించిన అనుభవాలను యిక్కడ తిరిగి చిత్రించాను. ఏదో-అన్నీ యిక్కడ మళ్ళీ కొత్తగా కనిపించాయి.

యు : బయటకు వెళ్తే మళ్ళీ అన్నీ కొత్తగా కనిపిస్తాయేమో?

చి : కావచ్చు అలా కనబడడమే కదా నీ జీవం?

యు : కానీ నిజమైన సత్యం ఏది? అదా? ఇదా?

చి : (నవ్వి) అది మాత్రం తెలియకూడదు. తెలిస్తే యింకేముంది? అప్పుడు నేను చిత్రాలు వేయలేను. ఇక నాకు శాంతి ఉండదు -అదంతా సరే. నువ్వు ఏదో చెప్తున్నావు పోనీలే కాసేపు వేయనులే- నువ్వు చెప్పు.

యు : కాసేపు కాదు,చాలాసేపు పడుతుంది.చాలామందిగురించి చెప్పాలి.

చి : అయితే ఒక పని చేద్దాం నువ్వు యిదిగో ఈ రాతి మీద కూర్చో. నాకు చెబుతూ ఉండు నువ్వు. చెప్పింది నేను చిత్రిస్తూ ఉంటాను. ఇంతలో (కొడుకు వైపు చూపించి) అతడూ లేవవచ్చు.

[చిత్రకారుడు చిత్రం వేయడానికి తన సరంజామా అంతా సర్దుకుంటూ ఉంటాడు. అంతలోగా యువకుడు మూర్ఛపోయి ఉన్న కొడుకు దగ్గరకు వెళ్ళి అతన్ని కదిపి చూసి, చలనం లేకపోయేసరికి, తిరిగి చిత్రకారుడు ఉండే చోటుకు వచ్చి చిత్రకారునికి ఎదురుగా ఒక రాతిమీద కూర్చుంటాడు.]

చి : ఊ! ఇక చెప్పు.

యు : ఆ-చెప్తాను.ఎలా వచ్చిందో ఏమిటో కానీ నాలో ప్రశ్న ప్రవేశించింది. ఎవరు? ఎందుకు? ఎలా? ఆ ప్రశ్న పెరిగి పెద్దదయి నన్ను కబళించి వేస్తూంటే విపరీతంగా కేకలు వేశాను.

ఏవేవో ఆలోచనలు-కొన్ని చెప్పగలను, కొన్ని భావాలకు మాటలు లేవు. నాలో విపరీతమైన స్పందన. దేన్నో తెలుసుకోవాలని తృష్ణ. అంతా నాదే అనిపించేది కాసేపు.మరుక్షణం అన్నింటినీ వదిలేయాలని అనిపించేది. చాలా భయం వేసేది. చాలా ధైర్యంగానూ ఉండేది కదలలేకపోయేవాడిని. గాలిలో తేలిపోయేవాడిని. ఒకసారి ఆశ వెంటనే నిరాశ. దూరం నుంచి అందమైన రాగాలు. నాలో ప్రేమ, కరుణ, ఆనందం, దుఃఖం ఎవరిమీదో కోపం. ఎవరు నేను? నేనంటే? నేనేం చేయాలి? ఎందుకు చేయాలి అనేవాడిని. ప్రతి దానినీ ప్రశ్నించేవాడిని.

[రాత్రి-పగలు]

క్రూరమైన రాత్రి పగళ్ళు మాత్రం నిరంతరం పరిగెడుతూనే ఉండేవి. ఏదో తెలిసినట్లనిపించేది. శాంతి. శాంతి. మళ్ళీ ప్రశ్న. యుద్ధం మొదలు ఆ ఆరాటం భరించ లేక కేకలు వేసాను. (ఆవేశంగా) యుద్ధం, యుద్ధం యుదం.

[అలసిపోయినట్లు కూర్చుంటాడు యువకుడు. అతడు చెప్తున్నంత సేపూ చిత్రకారుడు శాంతంగా, వేగంగా చిత్రిస్తూనే ఉంటాడు.]

చి : చిత్రించాను. తరువాత చెప్పు

యు : అప్పుడే చిత్రించారా [అని లేవబోతాడు]

చి : నాకు అలవాటేలే చెప్పు (చేత్తో రావద్దని సైగ చేస్తూ] ఆగాగు, చివరకు చూస్తావుగా. తరువాత చెప్పు.

యు : [కూర్చుంటూ] సరే-నేను అలా అశాంతితో కేకలు పెడుతుంటే, ఒక ముసలాయన వచ్చాడు. నా ప్రశ్నే నా అశాంతికి కారణమని చెప్పాడు. ఇంతలో మరొక వ్యక్తి వచ్చి, ఆయన్ను విమర్శించి అతను మోసగాడని చెప్పాడు. ప్రశ్నే నాకు బలమన్నాడు. ఇద్దరూ వాదించుకొన్నారు.

ఒకరు శాంతి అంటారు—ఇంకొకరు దాన్ని జడత్వం అంటారు. ఒకరు అక్కడే సృజనత అంటారు- ఇంకొకరు దాన్ని మృత్యువు అంటారు. ఒకరు ఆత్మ అంటారు ఇంకొకరు పదార్థమంటారు ఒకరు విధి అంటారు ఇంకొకరు సమాజమంటారు. ఒకరు....

చి : సరి. సరి వాళ్ళెవరో నాకు తెలిసారు. అర్థం అయింది. వాళ్ళను వదిలి పెట్టి తరువాత చెప్పు

యు : అప్పుడే వాళ్ళను చిత్రించేసారా?

చి : వాళ్ళను కాదు. రూపాలను చిత్రించడం మానేసి చాలా కాలం అయిందని చెప్పలేదూ ! సరే తరువాతచెప్పు.

యు : వాళ్ళ వాదనలు ఆపమని, సత్యం ఏమిటో చెప్పమని అడిగాను. ఇంతలో ఆ ముసలి వాడు శవాన్ని తీసుకు రాకపోతే ఆ వాదన ఆగేదే కాదేమో.

సరే-అప్పుడో ముసలతను తన భార్య శవాన్ని మోయించుకొని అక్కడకు వచ్చాడు. ఆలోచించగా అతనివి దొంగ ఏడుపులు అనిపిస్తున్నాయి. శవాన్ని దింపి చూపించి ఒక రూపాయి అడిగాడు.

చి : [చిత్రం వేస్తూనే] అవునవును అతను నాకు తెలుసులే.

నువ్వు ముందు చెప్పు.

యు : ఆరే అతడు తన భార్య గురించి చెప్పాడు. ఆ పేదతల్లి తన సర్వస్వం ధారపోసి తను కూడా తినక కొడుక్కి పెద్ద చదువులు చెప్పించిందట. అతను తరువాత పెద్దవాడై అందరినీ మరచిపోయి ఎక్కడికో వెళ్ళిపోయాడు. తన చివరి రోజుల్లో ఆ ముసలి తల్లి రోగంతో. సరిగా తిండి లేక చనిపోయింది.

[కొంచెం ఆగి] ఆ కొడుకు ఎవరో తెలుసా [కొడుకుని చూపుతూ] ఇదుగో, ఇతనే.


చి : అనుకున్నానులే

యు : వాదులాడుకునే ఆ యిద్దరి వ్యక్తులనూ నేనప్పుడు ఆ తల్లిలో సత్యం చూపమన్నాను. వాళ్ళ వాదన మళ్ళీ మొదలయింది.

ఒకరు శాశ్వతమంటారు ఇంకొకరు అదే నిజ

మ [illegible]

ఒకరు [illegible]ధి అంటారు. ఇంకొకరు బలహీనత వెర్రితనం అంటారు. ఆ శరీరంలో ఏముందో కోసి చూద్దాం అన్నాడు ఆ రెండవ వ్యక్తి. ఆ ముసలతను కోపంతో ఎగిరిపడి కొట్టినంత పని చేసాడు అతన్ని. అంతా నిజమనుకొన్నాను కానీ, ఆ మృత దేహాన్ని అతను యిరవయి రూపాయలకు అమ్మివేశాడు.





చి : [చిత్రించడం కాసేపు ఆపి] అమ్మేశాడా ఎలా?

యు : ఎలా ఒప్పించాడో కానీ, అప్పుడే అక్కడకు వచ్చిన ఒకతను ఆ ముసలతన్ని తన భార్య శరీరం అమ్మడానికి ఒప్పించాడు. అతనే డబ్బిచ్చి రసీదు కూడా తీసుకొన్నాడు.

చి : [పెద్దగా నవ్వుతూ చేతిలో ఉన్నవాటిని క్రిందపెట్టి] ఓహ్ అతనా ! అతనూ వచ్చాడా. అతను కాకపోతే ఆపని యింకెవరు చేస్తారు? భలే. భలే [నవ్వు నాపుకుంటూ] సరే తరువాత చెప్పు.

యు : అతను నీకు తెలుసా?

చి : [నవ్వు నుండి తేరుకొంటూ] అతను తెలియకపోవడం

ఏమిటి? బయట ప్రపంచంలో ఉన్నప్పుడు వాళ్ళబొమ్మలు ఎన్నిగీసానమకొన్నావు. తెలుసులే. తెలుసులే! ఇంతకూ ఆ శవంపై అతని పేరు చెక్కమన లేదు కదా? (అంటూ కుంచెలు మళ్ళీ చేతిలోకి తీసికొంటాడు.]

యు : అలాంటి పనే చేశాడు. ఆ శరీరం పుంచడానికి ఒక బల్ల తెచ్చి పెట్టాడు. దానిపై అతని తండ్రి పేరు వ్రాయించుకొచ్చాడు. మళ్ళీ వచ్చి ఎక్కడినుండోగాని 'శాస్త్రం తెలిసిన వాడి'ని చెప్పి మంచి ఉద్దండుణ్ణే తెచ్చాడు.


చి : [సీరియస్‌గా అతని పని చేసుకొంటూనే] సరే. అతని సంగతి నాకు బాగా తెలుసు. అతనెవరో కూడా చిత్రిం చేసాను. అతన్ని చాలించి తరువాత చెప్పు.

యు : ఇంకా సేపట్లో ఇంకో యిద్దర్ని తెచ్చి మాలో చేర్చుకోమన్నాడు. వెంట తన పేరుతో బోర్డు కూడా వ్రాయించు కొచ్చాడు. అంతా బాగా నేర్చుకుంటే మంచి ఉద్యోగం, డబ్బు వస్తాయని వాళ్ళకు ఆశ చూపాడట. ఇంతా చేస్తే వాళ్ళు ఆ బల్ల దగ్గరకు కూడా రారు.

వాళ్ళ గొడవ మాకు పట్టలేదు. ఆ నాల్గవ వ్యక్తి శరీరాన్ని కోసి చూపిస్తూనే వున్నాడు. మొదటి వ్యక్తి తనకేమీ పట్టనట్లు వెళ్ళి జపం మొదలెట్టాడు. ఎన్ని రాత్రులు, ఎన్ని పగళ్లు గడిచాయో. అంతలో ఆ ముసలిదాని శరీరంమాత్రం మా కళ్ళ ఎదుట ముక్కలు ముక్కలుగా మిగిలింది.

చి : కొంచెం ఆగు కొంచెం ఆగు. [అని మళ్ళీ రంగులు కలుపుకుంటాడు.] ఇక ఈ వేళ ఏదో చిత్రం వేయలేదనే దిగులు మాత్రం లేదు. [అని తయారుగా ఉన్నట్లు యువకునివైపు చూస్తాడు]

యు : ఇంతలో ఇదిగో (అని క్రింద మూర్ఛపడివున్న కొడుకుని చూపించి] ఇతను వచ్చి తనే ఆమె కొడుకునన్నాడు. ప్రపంచం అంతా చూసి తల్లి విలువ తెలుసుకుని తిరిగి వచ్చాడట. చనిపోయాక ఆమె శరీరం యిరవయి రూపాయలకు అమ్మబడిందని తెలిసి అక్కడకి పరిగెత్తుకు వచ్చాడు.



'నా తల్లి ఏదీ' అని అరిచాడు. చూపించాం. ఏముంది. ముక్కలు ముక్కలుగా మిగిలి వుంది. ఒకటే ఏడ్చాడు. అతని దుఃఖాన్ని నేను మాటలతో చెప్పలేను.

చి : [బాధతో] నేను ఊహించ గలనులే చెప్పు.

యు : తన తల్లిని తనకు యివ్వమన్నాడు. ఇంకెక్కడి తల్లి! కనీసం ఆమె దేహాన్ని యివ్వమన్నాడు.

అంతలో మూడవ వ్యక్తి వచ్చి వీల్లేదన్నాడు. ఆ శరీరం పై అధికారం తనకే వున్నదన్నాడు. రసీదు కూడా చూపించాడు. కోర్టుకు వెళ్ళినా గెలవలేవన్నాడు. మా అందరికీ జాలివేసింది. ముందు ఏదో ఒక ముక్క తీసికెళ్ళడానికి ఒప్పుకొన్నాడు అతను. పాపం సరే అన్నాడు యితడు. కానీ ఏది తీసికెళ్ళాలో నిర్ణయించుకోలేకపోయాడు. కాసేపు ఒక ముక్క, కాసేపు యింకొకటి, కాసేపు గుండె కాసేపు మెదడు. కానీ ఏది? ఏది తీసికెళ్ళాలి?

ఆ ఇద్దరువ్యక్తులూ వాదించుకొంటూనే వున్నారు. మొదటి వ్యక్తి ఆమెను అర్థం చేసుకుని ఆ ఆత్మ బలంతో బ్రతకమంటాడు. రెండవ వ్యక్తి ఆమె ఇక ఏమీ చేయదంటాడు. అతన్ని తన స్వశక్తితో తన జీవిత నిర్మాణం చేసికోమంటాడు. ఆ నాల్గవ వ్యక్తికి తన చనిపోయిన బిడ్డ జ్ఞాపకం వచ్చిందట. ఏడ్చాడు. అతను బల్ల ముందు ఒకడట. బయట మరొకడట. రెండవ వ్యక్తి అతన్ని బలహీనుడని విస్మరించాడు. చివరకి ఆ మూడవ వ్యక్తి జాలి నటించి ఇతన్ని [కొడుకు వైపు చూపించి] ఆ ముక్కలన్నీ తీసి కెళ్ళమన్నాడు. ఇదిగో [మూటవైపు చూపిస్తూ] ఈ మూటలో ఉన్నవి ఆ తల్లి శరీర ఖండాలే.

నాకు ఏమీ అర్థం కాలేదు. వాళ్ళిద్దరూ మాత్రం వాదించు కుంటూనే వున్నారు. నేను వెతుకుతున్న సత్యం కనబడ లేదనిపించింది. ఇతని కన్నీరులో అయినా కనిపిస్తుందేమో నని యితనితో కలిసి వచ్చాను.

చి : ఎన్ని రాత్రులు ఎన్ని పగళ్ళు గడిచాయి! ఈ పాటికి ఆ కన్నీరు కూడా ఇంకిపోయి ఉంటుంది.

యు : అయితే అందులో కూడా నేను ఏమీ చూడలేనా? ఎలా ఇక?

చి : [చిత్రం వేయడం పూర్తయినట్లు పరిశీలనగా చూసుకొని చేతిలోవివి క్రిందపెట్టి మళ్ళీ కాసేపు ఆలోచించి కుంచె తీసుకుని ఏదో సరిదిద్దుతాడు. మళ్ళీ మళ్ళీ చిత్రాన్ని చూసు కుంటూ చివరికి తృప్తి చెందినట్లుగా కనిపిస్తాడు.]

యు : అక్కడ వాళ్ళింకా వాదులాడు కొంటూనే ఉన్నారేమో.

చి : [వినపడదు. ఇంకా చిత్రంలోకి చూసుకుంటూ తృప్తిని పొందుతూ ఉంటాడు]

యు : [అతని వైపు చూస్తూ బిగ్గరగా] వాళ్ళక్కడ ఇంకా వాదులాడుకొంటూనే వున్నారేమో.

చి : వాళ్ళు ఎప్పుడూ వాదులాడుకొంటూనే ఉంటారు. వాళ్ళ పనే అది.

యు : [ఆవేశంగా] కానీ సత్యం, సత్యం ఏది?

చి : (వినపడదు. మాట్లాడడు)

యు : మీకు వినపడడం లేదా? ఆ చిత్రంలో మీకు అంత తృప్తి ఉందా?

చి : ఈ చిత్రాలు వేయడమే నాకు తృప్తి. శాంతి.

యు : అదే సత్యమా?

చి : నాకు తెలియదు అసలైన సత్యం తెలిస్తే యింకా తెలును కోవలసింది ఏముంటుంది? అందుకనే నేను దానికోసం ప్రయత్నించను. నాకు ఈ రంగుల కలయికే ఆనందం.

యు : కానీ, అదే సత్యం కాదుగా, అవునా?

చి : ఓహ్, తీరని తృప్తికలిగించే ఈ రంగుల కలయిక, నన్ను వెంటాడి నాతో కలిసిపోయి, నన్ను నడిపించే ఈ కలయిక (ఆవేశంగా) ఈ కలయిక వెనుక, ఈ కలయిక వెనుక—

యు : (అతని దగ్గరకు వస్తూ) ఆ, ఆ దానివెనుక, దాని వెనుక ఏదైనా సత్యం ఉందేమో చూడండి— నాకూ చెప్పండి.

చి : (యువకుని ప్రశ్నవిని అతని ముఖంలో ఆలోచనారేఖలు కదులుతాయి. ఆలోచించి, యువకునివైపు తిరిగి ఏదో చెప్పబోయి, నెమ్మదిగా నవ్వి) ఎందుకులే. నేనేదయినా చెప్తే, దానికి ఒక పేరు కావాలంటావు, నిర్వచనం కావాలంటావు. అదీలేదంటావు. మళ్ళీ చివరకు నీకు ప్రశ్నే మిగులుతుంది.

యు : లేదు. లేదు. చెప్పండి. వెంటనే చెప్పండి.

చి : ఒద్దులే, నాకు ఓపికలేదు. మాటలు మరిచిపోయాను. ఇప్పుడు నాకు తెలిసింది. ఈ రంగులే. చేతనయింది వాటిని ఒకచోట చేర్చడమే నీకు కావలసింది ఏమైనా ఈ చిత్రంలోనే దొరుకుతుందేమో చూసుకో.

యు : చిత్రం పూర్తయిందా?

చి : ఓ, అయింది ఈ వేళకు అయింది. కానీ తరువాత ఏం వేయాలి అన్న ఆలోచన మొదలయింది.

యు : చూడగా నువ్వు కూడా నాలాగానే దేనికోసమో వెతుకుతున్నట్లున్నావు.

చి : ఏమో. అయినా నీ ప్రశ్న నీకు అశాంతి. నా చిత్రం నాకు తృప్తి. శాంతి.

# బాలిక నుంచి భార్య దాక యాత్ర!

నేను రిక్తహస్తాలతో రాస్తున్నాను నీవు అశ్రు నేత్రాలతో చూస్తున్నావు.

బొట్లు బొట్లుగా నా దుఃఖం కాగితపు బుగ్గలమీద రాలుతోంది.

ఉదాసీనంగా నీ ముఖం దూరదూర దిగంతాల్లో తేలుతోంది.

జ్ఞాపకాలు ఇంతగా బాధిస్తాయని నేనెప్పుడూ ఎరుగను

నీ దోసిట్లో ఒకప్పుడు నీళ్ళు కూడా పియానోలు వాయించేవి.

నీ నవ్వుల్లో కాంతుల్ని గెలక్సీలు కూడా దొంగిలించేవి.

మా గుమ్మంలో నీ పరికిణీ కదిలితే చాలు మా కిటికీల్లోకి ప్రభాతాలు పరుగులెత్తేవి.

ఓ తల్లీ గగనంలో ఒకప్పుడు నక్షత్రాలు చూచే నీ కళ్ళు ఇవాళ ధరిత్రిమీద రాలిన మెతుకుల్ని చూస్తున్నాయి.

క్రమంగా నీ ముఖంలో నవ్వు నిష్క్రమించడం చూచాయి ఈ కళ్ళు.

నీ పెదవులు పాటల్ని త్యాగం చేయడం చూచాయి ఈ కళ్ళు.

నీ విప్పుడు జీవితంచెక్కిన ఒక మౌనమూర్తివి.

బాలిక నుంచి భార్యదాకా ఒక యాత్రవి

మా కోట విడిచిపెట్టి ఎక్కడో ఎగురుతున్న చిరిగిపోయిన ఒక జెండావి.

నేను భరించలేను. ఈ తుపానుల్ని ఆహ్వానించలేని పుస్తకం నా జీవితం.

ఇవాళ నీవు నిశ్శబ్దాలతో ఏకాంతంగా గది తుడుస్తున్నావు.


నేను ఏకాంతాలతో నిశ్శబ్దంగా ఉరిపోసు కుంటున్నాను.

అమ్మా! నీవు ఏ భూమి వీపుమీద చీపురుతో తుడుస్తున్నావో ఆ వీపుమీద ఒక దేశం ఉందని నీకు తెలీదు.

ఆ దేశంలో నీ తమ్ముళ్ళు జంతువుల్లా బరువులు మోస్తున్నారని నీకు తెలీదు.

నా కన్నీళ్ళు ఎప్పుడూ దండలు దండలుగా మీకే అంకితమని నీకు తెలీదు....

—శేషేంద్ర



యు : ఏదీ. నీకు అంత శాంతినిచ్చిన చిత్రాన్ని నన్ను కూడా చూడనీయి [అంటూ నెమ్మదిగా కాన్వాసు వద్దకు నడిచి. ముందు తేలికగా, వెంటనే తీక్షణంగా చిత్రంలోకి చూసి భయంతో కేకవేసి) "ఏమిటిది? ఏమిటీచిత్రం ఇంత భయంకరంగా ఉంది. నేను చూడలేను ఈ రంగుల్లోకి" (అంటూ చేతులతో ముఖాన్ని కప్పుకొని ప్రక్కనే ఉన్న చిత్రకారునిపై వాలిపోతాడు.]

చి · [ఓదార్చుతున్నట్లుగా] ఫరవాలేదుచూడు. నేనూ ఒకప్పుడు నీలానే భయపడేవాడిని ఇప్పుడు అలవాటయిపోయింది. ఇప్పుడు నాకదే ఆనందం. ఏదీ. నెమ్మదిగా చూడు, ఫరవాలేదు చూడు

యు : (నెమ్మదిగా. భయం భయంగా చిత్రం వైపు చూస్తాడు కొంచెం సేపు చూసి మళ్ళీ చేతులతో ముఖం కప్పుకొంటాడు]

చి : [భుజంపై తడుతూ] భయపడకు. చూడు. ఫరవాలేదు

యు : [నెమ్మదిగా చూస్తాడు ఈసారి కొంచెం ఎక్కువసేపు చూస్తాడు. నెమ్మది నెమ్మదిగా భయపూరితమైన అతని ముఖంలో కొత్త నవ్వు కనబడుతుంది. మధ్యలో ఒకసారి చిత్రకారుడివైపు చూసి మళ్ళీ చిత్రంలోకి చూస్తాడు ]

అవును. ఇప్పుడు కొంచెం భయం తగ్గింది [ఇంకాసేపు తీక్షణంగా చూసి] అవును ఇప్పుడు దీన్ని చూస్తోంటే ఏదో కొంచెం ఆనందంగా ఉంది- బహుశా భయం తగ్గడం మూలకంగానేమో [కాస్త ఆగి, చూడలేక] లేదు, లేదు. ఈ చిత్రం చాలా భయంకరంగా ఉంది. నేను జరిగింది చెప్తున్నంతసేపూ దీన్నా నీవు చిత్రించింది వద్దు వద్దు నేను చూడలేను.

చి : నేను ఏం చేయను! ఎలా ఉందో అలానే చిత్రించాను చూసేవాళ్ళకు భయమో, ఆనందమో, ఆశనో, నిరాశనో నాకు అవసరం లేదు. నేను నా తృప్తికోసం వేసికొంటాను




ఈ చిత్రాలను ఇంకొకరి కోసం కాదు.

యు : [ఇంకా పరిశీలనగా చూస్తూ] అవును ఇప్పుడు కొంచెం బావుంది. లేదు, లేదు చాలా బావుంది. అవునూ— నేను చెప్పిందంతా చిత్రించావా?

చి : అవును ఏదీ, చూడు [అని కాన్వాస్‌పై వేలు పెట్టి చూపుతూ] ఆ- ఇక్కడ చూడూ, ఇక్కడ నీ వద్దకు వచ్చిన మొదటి వ్యక్తిని. ఇక్కడ రెండవ వ్యక్తిని. ఇక్కడ ఆ ముసలతన్ని, ఇక్కడ ఆ తల్లిని, ఇక్కడ....

యు : [అతని మాటలు ముగియకుండానే, ఉత్సాహంగా] అవునవును. నాకు అర్థం అవుతుంది ఇక్కడ ఆమె కొడుకు కదూ.

చి : [ఉత్సాహంగా] అవును.

యు : ఇక్కడ శవాన్ని కొని బల్ల తెచ్చి పేరు వేయించుకొన్నతను కదూ

చి : అవునవును. చూడు ఎంత తేలిగ్గా గ్రహిస్తున్నావో!

యు : ఆ. నాకిప్పుడంతా అర్థం అవుతుంది. అందరూ స్వచ్ఛంగా నవ్వుతున్నారు. ఆ యిద్దరు. ఆ నాల్గవ వ్యక్తి.... కానీ.... వీటన్నిటి వెనుక. ఈ రంగుల వెనుక మరొక రంగు రంగుల తెర కనిపిస్తుంది నాకు. ఏమిటది?

చి : అదా! ఆ రంగులు నువ్వుపడ్డ ఆరాటం. ఏదో సత్యాన్ని తెలుసుకోవాలని నీలో కలిగిన స్పందన.

యు ; అవునవును. అబ్బ ఎంత బాగా వేశావు. నేను ఎంత తపన పడ్డానో, అదంతా నాకు నీ రంగులలో కనిపిస్తుంది ....కానీ....కానీ వాటిని కప్పేస్తూ వాటిపై ఈ రంగులు ....చూడూ, ఆ మొదటి వ్యక్తి. అతని ప్రత్యర్థి. యింకా మిగతా వాళ్ళు....అవును. అందుకే ఆ వెనుక రంగులు నాకు మొదట సరిగా కనపడలేదు

చి : నేనేం చెయ్యను! చెప్పుమరి నీలో ప్రశ్నతో కలిగిన యుద్ధం. దానినుండి పుట్టిన ఆరాటం, అశాంతి, వాట్ని కప్పివేస్తూ శాంతిని కలుగజేయడానికి ప్రయత్నించే సిద్ధాంతాలూ, తరువాత ఎదురుపడిన ప్రేమ, త్యాగం, దాని సత్వం, జడత్వం, అహంకారం, పశ్చాత్తాపం, స్వార్థంతో కూడిన వ్యవహారం, రాజకీయం, ద్వంద్వమయిన జీవిత యాత్ర....

ఇవన్నీ....వీటన్నిటి వెనుకా మరుగున పడిపోయావు. అందుకనే ఆ వెనుక నీ రంగులు కనపడలేదు నేనేం చెయ్యను?

యు : అవును నిజమే అనిపిస్తుంది. [కొంచెం ఆగి] ఇంతకూ నేను పదాల వలలోనూ, నీవు రంగుల వలలోనూ చిక్కపోలేదు కదా?

చి : ఆలోచించవల[illegible]. అయినా యిప్పుడదంతా ఎం[illegible]? నువ్వు ప్రశ్నించడానికి అలవాటు పడ్డట్లు, నేను చిత్రించ[illegible]నికి అలవాట[illegible] [illegible] ఈ వేళ కూడా ఒక [illegible] వేస్తాను.

యు . దీన్నేం చేస్తావు? అ[illegible]వా?

చి : [నిట్టూర్చి) ఎవరు కొంటారు? ఎవరికి కావాలి? ఎవరికి అర్థం అవుతుంది?

యు : మరి?

చి : బాగాలేని చిత్రాలు అమ్ముతాను బావుండేవి ఎవరూ కొనరు. సరేలే. నీ స్నేహితుడు లేడాదేమో చూడు.

యు : [చిత్రం వైపు చూస్తూనే] అవును. కానీ యింకా లేవ లేదు. [మళ్ళీ అతని ముఖంలో రంగులు మారుతాయి. భయంతో] ఈ చిత్రం చాలా భయంకరంగా ఉంది. [అని మళ్ళీ కాసేపు చూసి] ఇప్పుడు కొంచెం ఫరవాలేదు......... ఇప్పుడు చాలా బావుంది. [చిత్రకారుడు తన సరంజామా అంతా సర్దుకొంటూ ఉంటాడు]

యు : [చిత్రంలోకి చూస్తూ] సరే కానీ-నాకు యిక్కడ అర్థం కాలేదు [అంటూ చిత్రంలోకి వేలు చూపుతాడు]

చి : [లేచి అతని ప్రక్కకు వచ్చి] ఏమిటది?

యు : ఈ చిత్రం మొదట నాకు భయంకరమనిపించింది. తరువాత నెమ్మదిగా రసాత్మకమనిపించింది. చూస్తుంటే ఏదో ఆనందం. గంభీరంగాను ఉంది. కానీ-ఇక్కడ [చూపిస్తూ] ఇంత పేలవంగా వుందేమిటి? ఈ ఒక్కచోట రంగులు ఎందుకింత శక్తిహీనంగా ఉన్నాయి?

చి : ఓ. అదా? నీకు ఇంతకుముందే అర్థం అయిందను కొన్నాను. లేక నువ్వు చూడనే లేదా?

యు లేదు. ఇప్పుడు పరీక్షగా చూస్తుంటే అనిపిస్తుంది. ఎందుకిక్కడ ఇలా చిత్రించావు?

చి : సరిగా చూడు. ఆ శక్తిహీనత ఆ వెనుక రంగులలో నుండి పుట్టినట్లు లేదూ.

యు : అవునవును. నా ఆరాటం, అశాంతి, ఆ యుద్ధంనుండి పుట్టిన ఈ శక్తిహీనత- ఎందుకిలా?

చి : ఎందుకంటే- అక్కడ నిన్ను చిత్రించాను.

యు : [అదిరిపడి] ఆ!

చి : అవును. అక్కడ నువ్వే.

యు : [కోపంగా] అంటే నన్ను చిత్రించడానికి ఇంత పేలవమైన రంగులు- శక్తిహీనతను ప్రతిబింబించేటట్లు ఉపయోగించాలా?

చి : [నిర్వికారంగా] అవును.

యు : నీ ఉద్దేశం?

చి : అర్థం కాలేదా? నిన్ను చూడగానే ఎలా గుర్తుపట్టానని అడిగావు కదూ. ఇంకా అర్థం కాలేదా?

యు : [రోషంతో] అంటే ఈ చిత్రంలో నేను తప్ప మిగతా వాళ్ళ శక్తి ఏమిటి?

చి : 'నమ్మకం' .చూడు మరి. వాళ్ళంతా అంతా తెలిసినట్లు మాట్లాడలేదూ నీ ముందు. ఒకరి మాటలు యింకొకరు విన్నారా?వాళ్ళ సిద్ధాంతం,వాళ్ళ నమ్మకం తప్ప ప్రక్కకు చూసారా? ఒకరికి సత్యం ఆత్మ అన్నారు. ఇంకొకరు పదార్థం అన్నారు. అదే వాళ్ళ నమ్మకం. ఆ ముసలతను చూడూ. ఇరవయి రూపాయల మీద ఎంత నమ్మకంతో భార్య శవాన్ని అమ్మేశాడో ఆ వ్యవహారికుడు చూడు- ఏ సిద్ధాంతం అవసరం లేదతనికి. స్వార్థమే అతనికి సత్యం. అతనితో వచ్చిన యిద్దరు చూడు. వాళ్ళసలు నీలాగా ప్రశ్నించుకొంటారా? హాయిగా బ్రతికేస్తారు.


ఆ తల్లి చూడు. ఎంత ధైర్యంగా, నమ్మకంతో అంత త్యాగం చేసిందో.తను చేసే త్యాగాన్ని ఎందుకు? అవసరం ఏమిటి అని ప్రశ్నించుకొందా? ఆ కొడుకు చూడు. ఆ తల్లిని కాలదన్ని వెళ్ళిపోయినప్పుడు ఏమీ బాధపడలేదు. తను చాలా మంచి పని చేస్తున్నాననుకొన్నాడు. ఇప్పుడెంత హృదయ పూర్వకంగా పశ్చాత్తాప పడుతున్నాడో చూడు.

వాళ్ళందరూ వాళ్ళ పనులు ఎంత ఖచ్చితంగా చేసుకుపోయారో చూడు మరి నువ్వు మాత్రం ఏ నమ్మకమూ లేక కాసేపు అటు, కాసేపు యిటు ఇంకా నీజీవితానికి అర్థమే దొరకలేదు. ఎలా, ఎందుకు జీవించాలో కూడా తెలియదు. ఇక నేనేం చెయ్యను? నిన్ను బలహీనంగా చిత్రించక

యు : కానీ, నేను ఎంతప్రయత్నిస్తున్నాను సత్యాన్ని తెలుసుకోవాలని.

చి : నేను కాదనలేదు.

యు : మరి- ఆ సత్యాన్ని తెలుసుకోవడం కోసమే నేను ప్రతిదాన్ని ప్రశ్నించాను. ధర్మాన్ని, నీతిని, విజ్ఞానాన్ని— ప్రతిదాన్ని ప్రశ్నించాను. అన్నింటినీ ఎలా ప్రశ్నించానో 'నమ్మకాన్ని' అలాగే ప్రశ్నించాను. ప్రతి వాళ్ళూ వాళ్ళు నమ్మినది నమ్మమనేవాళ్ళే.... కానీ- నేను నమ్మకాన్నే ప్రశ్నించాను.



చి : వాళ్ళంతా ఏమనుకుంటున్నారో తెలుసా? ఏ నమ్మకమూ లేకపోతే జీవించడానికి ఆధారం లేదంటున్నారు ఒకరు ఒకటి నమ్మమంటారు. ఇంకొకరు యింకొక దాన్ని నమ్మమంటారు. మరి కొందరు ఏదో ఒకటి చేసి సుఖంగా జీవించడాన్ని నమ్మమంటారు

....ఇలా ఎందరో.... ఎందరినో చిత్రించాను.

యు : [చిత్రకారునివైపు ఆశ్చర్యంగా చూస్తూ] చూడగా- ఒకప్పుడు మీరు నాకంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ప్రశ్నించుకొన్నట్లు ఉంది.

చి : [మాట్లాడడు. నెమ్మదిగా నవ్వుతాడు.]

యు : మీకేదయినా సత్యం తెలిసిందా?

చి : [నవ్వుతాడు.]

యు : తెలిస్తే నాకూ చెప్పకూడదా? నేను ఒక నమ్మకంతో జీవిస్తాను.

చి : [నవ్వి] నాకు తెలిసింది....చేతనయింది ఈ చిత్రాలు వేయడమే. అదే నాకు శాంతి, ఆనందం.... అదే నాకు సత్యం.

యు : కానీ, బయటి ప్రపంచానికి యింత దూరంగా.... ఈ శ్మశాన భూమిలో.... అక్కడి వాళ్ళను చిత్రిస్తారా? వాళ్ళకు అంత దూరంగా ఉండి....

చి : ఏం చేయను మరి? వాళ్ళ మధ్య నన్ను ఉండనీయరు.

యు : ...ఈ శ్మశాన భూమి—

చి : అవును ఈ శ్మశాన భూమి— ఇది ఒక్కటే వెదుకగా వెదుకగా, చివరకు దొరికిన ప్రదేశం. ఇక్కడకు ఏ నమ్మకమూ రాదు, ఏ రాజకీయమూ రాదు, ఇక్కడి నుండి చూస్తే, నాకందరూ కొత్తగా, వింతగా, స్వచ్ఛంగా కనిపిస్తారు.

యు : కానీ బయట ప్రపంచానికి యింత దూరంగా ఉండి, అక్కడి వాళ్ళను చిత్రిస్తారా?

చి : నేను చాలా కాలం అక్కడ జీవించిన వాడినే. ఆ జీవితం, దాని నడక నాకు బాగా తెలుసు. ఇక్కడకు వచ్చి మరచిపోయాననుకోకు— అయితే దానిలో మునిగాక, దూరంగా ఉంచి నాతో యిన్ని చిత్రాలు వేయించింది- ఈ శ్మశానమే- ఆ విశాలదృష్టి కోసమే నేను యిక్కడకు వచ్చింది.

యు : కానీ, అక్కడ, వాళ్ళ మధ్య ఉంటే- యింకా బాగా....

చి : చెప్పానుగా, నన్ను వాళ్ళ మధ్య ఉండనీయరు. నిజానికి నేనే ఉండలేను.

యు : అలా అయితే మీరు వేసే చిత్రాలకు అన్యాయం జరుగదూ వాళ్ళకయినా ఈ చిత్రాల మూలంగా ఉపయోగం?

చి : అవన్నీ నేనిప్పుడు ఆలోచించడం లేదు. నేను యింతకంటే ఏమీ చేయలేను.

యు : మీకెందుకు వాళ్ళపై అంత అసహ్యం? మీలో ఎంత నిరాశ! అంతా చూసి చిత్రించి మిగిలింది మీకు నిరాశనా?

చి : లేదు పొరబడ్డావు. నాకు ఎవరిపై అసహ్యమూ లేదు. యిష్టమూ లేదు. ఆశా లేదూ నిరాశా లేదు. నా చిత్రం ప్రతిబింబం. నాలో ఏది ఉన్నా అది అందులోకి సరఫరా అవుతుంది. అందుకే నేను వాటిని వదిలేసాను. ఒకప్పటి అనుభవంతో అర్థం చేసుకొంటాను. చిత్రిస్తాను.

యు : ప్రతిబింబం కానీ, నాకు సందేశం కావాలి నేను సత్యం తెలిసికోవాలి

చి : ఈ ప్రతిబింబాల్లో ఎక్కడైనా ఉందేమో చూసుకో. నిన్ను నువ్వు ఆ చిత్రాల్లో గుర్తించుకో. నేను అంతకంటే ఏమీ చేయలేను.

యు : [నిరాశగా] అయితే నాకిక సత్యాన్ని ఎవరు చెబుతారు? ఆ సత్యాన్ని పునాదిగా చేసికొని, దానిపై నా జీవిత భవనాన్ని అందంగా, గంభీరంగా కట్టుకోవాలనుకొన్నానే? ఆ భవనం నాకే కాక—అందరికీ, భవిష్యత్తులో కూడా అందరికీ ఉపయోగపడాలనుకొన్నానే.

చి : అక్కడ వాదులాడుకొనే వాళ్ళందరూ కూడా వాళ్ళు నమ్మినదాన్నే సత్యమని ప్రచారం చేస్తున్నారు. ఏదో ఒకటి తెలిసికొని నువ్వు కూడా వెళ్ళి ప్రచారం మొదలెట్టి అందర్నీ నమ్మమంటావు. వీలైతే శాసిస్తావు. అంతేగా!

యు : అంటే వాళ్ళకో సత్యమూ- నాకో సత్యమూనా? అలా కాదు. వాదన లేని సత్యం కావాలి నిజమైన సత్యం ఎందుకు మారుతుంది? సత్యం ఒక్కటే ఉంది ఉండాలి అన్ని ఉండవు.

చి : [విసుగుతో] అయితే వెళ్ళి వాళ్ళందరినీ ఒకటి చేయడానికి ప్రయత్నించు.

యు : ఇంతకూ, వాళ్ళకు అసలు నిజం తెలియదన్నట్లు మాట్లాడుతున్నావు నువ్వు. అమాయకతను కప్పిపెట్టుకోవడానికి వన్నిన సిద్ధాంతాలా అవి?

చి : ఎవరి నమ్మకం వాళ్ళకు హద్దు-నాకు ఈ చిత్రాలలాగా ఆ హద్దు ప్రశ్నకు అంతం. ఓహ్! నీ ప్రశ్నకు యిక అంతు లేదు. ఒకపని చేయి నువ్వు. సమాధానం కావాలంటే.

యు : ఏమిటది?

చి : రోజూ యిక్కడకు రకరకాల మనుషులు వచ్చి పోతుంటారు.

యు : ఇక్కడికా? ఎక్కడి నుండి?


చి : బయట ప్రపంచం నుండి.

యు : ఈ శ్మశానానికా? ఎవరు? ఇక్కడికెందుకొస్తారు? పూడ్చడానికో, కాల్చడానికో-

చి : ఈ శ్మశానం అంటే ఒక్క మృత్యువని మాత్రమే అనుకొంటున్నావా?

యు : మరి?

చి : అనుభవాలతో అలసిపోయి విశ్రాంతి తీసుకొనేదీ, చుట్టూ చూడలేక కళ్ళు మూసుకొనేదీ, భయపడి దాక్కునేదీ




యిక్కడే. ఇంకా ఎన్నిరకాల వాళ్ళు వస్తారనుకొన్నావు యిక్కడకు? ఇక్కడ- ఈ శ్మశానంలో ఎంతమంది వాళ్ళను చిత్రింపమని అడిగారనుకొన్నావు నన్ను?

యు : ఇక్కడ-ఇక్కడకు వచ్చారా?

చి : అవును. వాళ్ళు నమ్మినదే అంతిమ సత్యమని, యిక అంతకంటే ఏదీ లేదని, అందరికీ అదే ఆచరింపదగినదనీ. ఆ సత్యాన్ని చిత్రింపమంటారు.

యు : దానికి యిక్కడకు రావాలా?

చి : [నవ్వి] అంతిమ సత్యం. శ్మశానం అంతానికి సంకేతం కదూ మరి. ఇక్కడకు రాకపోతే మరెక్కడకు పోతారు? నీకంటే ముందు ఎవరో యువకుడు వచ్చాడు. ఎంత ఆవేశం అనుకొన్నావు! ప్రతిదాన్ని తన తుపాకితో పరిష్కరిస్తానంటాడు. ఆ ఆవేశాన్ని చిత్రించడానికి ఏ రంగులు వాడాలో, అని ఎంత తికమక పడిపోయాననుకొన్నావు. అంతకు ముందుగా యింకెవరో వచ్చారు. చాలా నీరసంగా ఉన్నాడు. 'ఇక ఏమీ లాభంలేదన్నాడు' ఇంకెవరో వచ్చారు. 'ప్రస్తుతం అంతా సరిగానే ఉంది. ఊరికే ఏదీ బాగా లేదని గొడవ. అంతే. అంతా సర్దుకుపోతుంది చూడండి' అన్నాడు. అంతకు ముందు.... (అని యింకా చెప్పబోతుంటాడు.


యు : వీళ్ళందరూ వాళ్ళు నమ్మిందే అంతిమ సత్యమన్నారా?

చి : అలా అనుకునే కదా వాళ్ళిక్కడకు వచ్చింది. లేకపోతే యిక్కడి కెలా వస్తారు?

యు : నువ్వు చెప్పేది వింటుంటే సత్యమనేది ఎప్పుడూ మారుతుందని నీ ఉద్దేశమనిపిస్తుంది.

చి : ఏమో- కొందరికి నిన్నలో పిచ్చి. అందుకని ఈ వేళా అదే అంటారు. కొందరికి అది అసహ్యం, వాళ్ళకు రేపటి పిచ్చి. అది ఈ వేళే మొదలు కావాలంటారు. నిన్న, ఈ రోజు, రేపులు అన్నీ ఒకరిలో ఉండవచ్చని వాళ్ళు ఆలోచించరు.

యు : మరి నేను. నేను యిక్కడికెందుకొచ్చాను?




చి : నీ ప్రశ్న విన్న యిక్కడకు లాక్కు వచ్చింది. నువ్వు ఇక్కడ ఎక్కువసేపు ఉండలేవులే. మళ్ళీ త్వరలోనే బయట ప్రపంచంలోకి వెళ్ళిపోతావు.

యు : కానీ. యిక్కడ నువ్వు కూడా నాకు అన్యాయం చేశావు. అక్కడి నుండి వచ్చేస్తుంటే వాళ్ళంతా నన్ను తిట్టారు. ఎగతాళి చేశారు. నువ్వు కూడా నన్ను వాళ్ళలాగే చూశావు. కాకపోతే రంగులు వాడావు- నన్ను శక్తిహీనుడిగా చిత్రించడానికి.

చి : నేను! నేనా? నేనంటూ ఏమీలేను యిక్కడ. ఇక్కడ నేను చిత్రకారుడిని. చిత్రకారుడుని మాత్రమే. నేను వాళ్ళ దృష్టితోనూ చూడను. నా దృష్టీ లేదు. చిత్రకారుడి దృష్టితో చూస్తాను.

యు : ఏమిటి నీ దృష్టి?

చి : ఈ రాత్రి. పగలు.

యు : [విసుగ్గా] మరి. మరి నేనెందు కిలా?

చి : నువ్వు ఈ రాత్రింపగళ్ళను దాటి ఎగరడానికి ప్రయత్నించావు. అందుకే నువ్విలా—

యు : ఇక చాలు. నాకు నీలో ఏదో వెలితి— శూన్యత కనబడుతోంది. నేను దాన్ని భరించలేకుండా ఉన్నాను.


చి : అవును. నేను ఆ శూన్యతను ఈ చిత్రాలతో నింపుకొంటాను.

యు : సరే. అదంతా పోనీయండి- నేను సత్యాన్ని ఎలా తెలుసుకోవాలో చెప్పగలరా?

చి : నాకంటూ తెలియదు. చెప్పానుగా ఇక్కడకు చాలామంది 'తెలుస'ని చెప్పేవాళ్ళు వస్తుంటారు. కొన్నాళ్ళు నాతో వుండు వాళ్ళు చెప్పేది కూడా విను. ఏమన్నా దొరుకుతుందేమో నీకు.

# జంతువు

ఎండలో తడిసిన ఇసుకలో
నా నీడ పొడుగునూ
నా అడుగుజాడల లోతుల్లో
నా బరువునూ కొల్చుకుంటూ
సముద్రుడు తెచ్చి పడేసే చెత్తలో
కానుకల్ని వెతుక్కుంటాను.
ఆకాశంలో ఇసుక నేసే వర్ణచిత్రాలూ
ఇసుకతో కెరటాలు ఆడే సరాగాలూ
కెరటాలతో గాలిపాడే మధురగీతాలూ
ఎండతో ఆకాశం చెప్పే విరహ కావ్యాలూ
నా కెందుకు?



కాని
సూర్యుడి రక్తం నీళ్ళలో ఇంకిపోయాక
నీడల నృత్యం చీకటిలో కరిగిపోయాక
జాడల లోతులు ఇసుకతో పూడుకుపోయాక
నాకు భయం వేస్తుంది.
-నేనో జంతువు నేమోనని!

-సి. ఎస్. విశ్వనాథం

యు : నేనిప్పుడు కొత్త జీవితాన్ని ప్రారంభించగలను కదూ. నా అందమైన భవిష్యత్ భవనాన్ని నిర్మించుకోగలను కదూ .. [భయంతో] ఒకవేళ సత్యం కనబడకపోతే....

చి : ఆ వాదులాడుకునే వాళ్ళలో ఎవరితో ఒకరితో చేరిపోతావు. ఎన్నాళ్ళని సత్యం కోసం వేచి ఉంటావు? లేకపోతే చాలా మందికి అవసరం లేనిది నాకెందుకులే అని జీవన వ్యాపారంలో మునిగిపోతావు అంతే-

యు : జీవన వ్యాపారం. ఛీ ఛీ [అసహ్యంతో] ఎంత నీచమైన పదం. జీవన వ్యాపారం.... నాకు కంపరమెత్తుతోంది వింటుంటే.

[ఆవేశంతో] వీల్లేదు. ఏమైనా సరే. నా ప్రశ్నకు సమాధానం మాత్రం వెతికి తీరుతాను. సత్యాన్ని తెలుసుకుని తీరుతాను....

[విరాళతో, నెమ్మదిగా] ఏమిటో. అంతా తలచుకుంటే కాసేపు గంభీరంగానూ, ఒకసారి పేలవంగానూ, అసహ్యంగానూ, ఇంకోసారి- ఏదో- చెప్పలేను— ఏదోగానూ వుంది.

చి : దానికి నువ్వేం చేస్తావు. ఉన్నదే అనుకొంటున్నావు.

[కాసేపు మౌనం. చిత్రకారుడు తన సరంజామా అంతా సర్దుకుని తన మొదటిస్థానంలో తల మోకాళ్ళ మధ్య పెట్టుకుని కూర్చుంటాడు]

యు : వాళ్ళు యింకా ఎంతసేపటికి వస్తారు?

చి : [కదలకుండానే] ఏమోమరి. ఇప్పుడే రావచ్చు- ఎప్పుడైనా రావచ్చు.

యు : [కాసేపు ఆలోచించి సిగ్గుపడుతున్నట్లుగా] ఎలానూ ఇంకా ఇతను లేవలేదు. ఈలోపు నేను వాళ్ళ దగ్గరకు వెళ్ళి ఆ వాదులాటలో ఏమైనా తేల్చుకున్నారేమో చూసి వస్తాను.

చి : [తలయెత్తి నవ్వుతూ] నేను చెప్పలేదూ.నువ్వు ఇక్కడ ఎక్కువసేపు ఉండలేవని. సరే వెళ్ళు.

యు : ఈ లోపు యితను [కొడుకువైపు చూపించి] లేస్తాడేమో కాస్త చూస్తుంటారు కదూ.

చి : సరేలే. అయినా అతనిప్పుడే తేరుకోలేడు. ఇంకా చాలా సమయం పడుతుంది. వెళ్ళిరా.

[వెళ్దామని సిగ్గుతో, అనుమానంతో నిలుచుంటాడు యువకుడు]

యు : ఈ చిత్రాన్ని ఏం చేస్తావు?

చి : ఏం. కావాలా?

యు : నీ దగ్గర ఉంచుకోవా?

చి : నా దగ్గర చాలా ఉన్నాయి. ఇది కూడా వాటిలో పడి ఒకటవుతుంది. కావాలంటే తీసికెళ్ళు.

యు : [ఆశతో] తీసికెళ్ళి వాళ్ళకు చూపిస్తాను.

చి : [నవ్వుతాడు]

యు : [కాన్వాస్ చేతిలోనికి తీసుకుని] ఇంత భయంకరమైన చిత్రాన్ని నేను ఎలా భరించను? అందునా నేను ఇందులో యింత బలహీనంగా-

చి : [మళ్ళీ నెమ్మదిగా నవ్వుతాడు]

యు : సరే వెళ్తాను. ఎలాగో తీసికొని పోతాను. వాళ్ళకు చూపెడతాను. ఈ లోపు యితన్ని చూస్తుంటావు కదూ. ఇంకా పాపం, అతను లేచి చాలా పనులు చేసుకోవాలి.

చి : [కూర్చున్న చోటు నుండే తల పైకెత్తి నవ్వి] మళ్ళీ వస్తావా?

యు : [అతడు నమ్మడం లేదన్న సిగ్గుతో] ఏం.అలా అడుగుతావు?

చి : ఏం లేదు. వస్తావా?

యు : [అనిశ్చయంతో] ఊఁ! వెళ్తాను.

[చిత్రకారుడు నవ్వి తల మోకాళ్ళలో దూర్చుతాడు. ఆ కొడుకు యింకా లేవలేదు. చిత్రకారుడివైపు, కొడుకువైపూ చూసి, చిత్రంలోకి చూసుకుని ఆ యువకుడు నెమ్మదిగా నిష్క్రమిస్తాడు.

(సమాప్తం)